## నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం, 05 - 10 - 2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి : 3 | సంచిక : 215 | పేజీలు : 4 | వెల: రూ.1/-


### తెలంగాణలో మరో మూడు రోజుల పాటు మోస్తరు వర్షాలు..!

తెలంగాణలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

### కొల్లూరు చెరువులో పడి ముగ్గురు చిన్నారులు మృతి

శామీర్ పేట,అక్టోబర్ 04 : ప్రమాదశాత్తు కొల్లూరు చెరువులో పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందిన సంఘటన శుక్రవారం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గ్రామంలోని చెరువు వద్దకు వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందారు.

## తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో...

# ఎంబిబిఎస్ సీటు కొట్టిన కేటుగాడు

**నిజం చెపుతాం సూర్యాపేట:** సూర్యాపేట పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్లు హర్షవర్ధన్, అరుణ్ జ్యోతి వారి పిల్లలకు కర్పూరం ప్రణవ్ వర్ధన్, ప్రత్యుష్ వర్ధన్ సూర్యాపేటలోని అంజలి పాఠశాల నందు ఒకటవ తరగతి నుండి 6వ తరగతి చిన్న కుమారుడు. 1నుండి ,ఎనిమిదోవ తరగతి వరకు పెద్ద కుమారుడు బి.సి.డి.గా కుల నమోదుచేసి 2018 నాడు తన కన్న తల్లి అయినా కర్పూరం అరుణ్ జ్యోతి తన కుమారులకు యస్. సి.మాల.కులముగా బదిలీ సర్టిఫికెట్లు మార్పు చేయవలసిందిగా అంజలి పాఠశాల యాజమాన్యాన్ని కోరడమైనది అట్టి పాఠశాల యాజమాన్యం కుల మార్పిడి చేయటం కుదరదని తేల్చి చెప్పారు, వెంటనే వేరే స్కూల్ కు అడ్మిషన్లు మా ర్చి దీనిపై మోస పూరిత విధానాలతో పట్టణములోని సూర్యాపేట మున్సిపాలిటీ కాంప్లెక్స్ లో ఉన్న శ్రీ సాయి వాసవి మీసేవ కేంద్రం నందు తప్పుడు సమాచారంతో. సిఎన్‌డిఓ 2181427 4590 నంబర్ తో దొంగ సర్టిఫికెట్ తయారు చేయించి ఆ దొంగ సర్టిఫికెట్ పొందుటకు గాను తల్లి పేరు ను లక్ష్మమ్మగా మార్చి యస్. సి.మాల కులం సర్టిఫికెట్ కొరకు సూర్యాపేట తాసిల్దార్ కార్యాలయంలో అప్లై చేసి తహసిల్దార్ మరియు ఆర్ ఐ ల తో కుమ్మక్కై యస్. సి మాల సర్టిఫికెట్ 2018 ఆగస్టు 20వ తారీకున సూర్యాపేట తహసిల్దార్ కార్యాలద్వారా. యస్. సి కుల ధ్రువీకరణ పత్రం పొందడం జరిగింది. పొందిన తదుపరి ఉన్నత చదువులకై యస్. సి.కుల సర్టిఫికెట్ ని వాడుకొని కష్టపడి చదివిన అసలైన యస్. సి విద్యార్థుల కు రావాల్సిన ఎం.బి.బీస్.సీటును తప్పుడు కుల సర్టిఫికెట్ ద్వారా బలవంతంగా పొందాడు. కష్ట పడి చదవుకోవాలి బిడ్డ అని చెప్పవలసిన తల్లితండ్రులే అడ్డదారి చూపించి .యస్. సి . కోట లో ఎం.బీ.బీ.ఎస్ సీటు సంపాదించిపెట్టి కామినేని మెడికల్ కాలేజ్ నార్కట్ పల్లి లో దర్జాగా ఎం.బి.బి.ఎస్. చదువుతున్నాడు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న యస్. సి.ఐక్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుండమల్ల మల్లేష్ నిజమైనా యస్. సి కులానికి చెందిన విద్యార్థుల కు అన్యాయం జరిగిందని ఆవేదన చెందుతూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయగా అట్టి విషయంపై కలెక్టర్ డి.ఎల్.సి. సి ఛైర్మెన్ ను ఎంక్వయిరీ చేయమని ఆదేశాలు జారిచేయేదం జరిగింది దీనిపై సమగ్ర విచారణ జరిపించిన జిల్లా కమిటీ చైర్ పర్సన్ అడిషనల్ కలెక్టర్. జె.స్. లత.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి కలెక్టర్ కీ నివేదిక ఇవ్వడం జరిగింది దీనిపైకలెక్టర్ స్పందించి ఎస్సీ సర్టిఫికెట్ ని రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు


TC as SC-mala instead of BC-D. But the concerned Principal has not agreed to change the Caste on the TC and also he was simply refused her request.

In this connection it is to submit that in the reference 5th cited, the Tahsildar, Suryapet has reported that Sri K.Harshvardhan, Dy. DM and HO, Suryapet F/o K.Prathush Vardhan is originaly belongs to BC-D caste by birth, but he was taken SC Caste Certificate as SC Mala caste, but the parents of the students have got inter caste marriage certificate.

In view of the above said circumstances the committee is recommended for cancellation of the above Caste certificate bearing No. (CND021814274084), Dt: 01.09.2018. issued to Sri Karpuram Prathush Vardhan S/o K.Harshvardhan by Tahsildar Suryapet.

DSCDO DTWO DBCWO Addl. Coll.,

## మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం:కోమటిరెడ్డి



హైదరాబాద్,అక్టోబర్ 04: అమెరికా తర్వాత అధిక బహుళజాతి కంపెనీలు హైదరాబాద్ లోనే ఉ న్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరా బాద్‌లో అసోచామ్ ఆధ్వర్యంలో అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరు అయ్యారు. ఈ సం దర్బంగా ఆయన మాట్లాడారు. ఎన్నిరెన్ని ఆరోపణలు చేసినా, ఎన్ని అటంకాలు ఎదురైనా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మూసీ కంటే ప్రమాదకరమైన సబర్మతిని మంచినీటి సరస్సుగా మార్చారని గుర్తుచేశారు. అంతేకాదు.. రీజనల్ రింగ్ రోడ్‌తో హైదరాబాద్ రుపురేఖలే మారబోతున్నాయని అన్నారు. దాదాపు 30వేల కోట్ల రూపాయలతో చేపట్టే ఈ ప్రాజెక్టుకు కేంద్రం సాయం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..





దంతెవాడ,అక్టోబర్ 04: ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బస్తర్ రేంజ్‌లోని నారాయణ్‌పుర్-దంతెవా డ సరిహద్దు అటవీ ప్రాంతంలో ఇవాళ తుపాకుల మోత కలకలం రేపింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 30 మంది మావోలు మృతిచెందినట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ, నారాయణ్‌పుర్ జి ల్లాల సరిహద్దు అటవీ ప్రాం తం అబూజ్‌మడ్‌లో మా వోయి స్టులు ఉన్నట్లు పోలీ సులకు పక్కా సమాచారం అందింది. ఈ మేరకు ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా కూం బింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళా లకు మావో యిస్టులు తారసప డ్డారు. దీంతో ఇవాళ మధ్యాహ్న సమ యంలో భద్రతా దళాలు, మావోలకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఒకరిపై ఒకరు తూ టాల వర్షం కురిపించుకుంటూ ఇరువర్గాలు భీకర ంగా పోరా దుతున్నాయి. ఎదురు కాల్పుల్లో 30 మంది మావో యిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను ఘటనా స్థలంలో గుర్తించినట్లు భద్రతా దళాలు తెలిపాయి.

అలాగే మృతుల నుంచి భారీఎత్తున ఆటోమేటెడ్ ఆయుధా లు, ఏకే 47 సహా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతున్న ందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భద్రతా దళాలు తెలిపాయి. బస్తర్ ప్రాంతంలో ఈ ఏడాది 170మందికి పైగా మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 03వ తేదీన ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో భారీ ఎన్‌కౌంటర్‌లో జరిగింది. బీజాపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లో మావోలు ఉన్నారని అందిన సమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ నిర్వహించారు.

ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారని చెప్పారు. వెంటనే అప్రమత్తమై న పోలీసులు ఎదురు కాల్పులకు దిగారు.. ఈ భారీ ఎన్‌కౌంటర్‌లో 9మంది మావోలు మృతిచెందారని అధికార వర్గాలు తెలిపాయి. ఘటన స్థలంలో భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించా రు. 303 సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్‌తోపాటు 12 తుపా కులు దొరికినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాలను ఘటనా స్థల ంలో గుర్తించినట్లు భద్రతా దళాలు తెలిపా యి. అలాగే మృతుల నుంచి భారీఎత్తున ఆటోమేటెడ్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## కేటీఆర్, హరీశ్ రావు, సబిత ఆధారాలతో రండి..

### ఫామ్ హౌస్ ఆరోపణలపై పట్నం మహేందర్ రెడ్డి...

హైదరాబాద్,అక్టోబర్ 04:

తన ఫామ్ హౌస్ ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో ఉ న్నదంటూ ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలను మండి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఖండించారు. నా ఫామ్ హౌస్ అక్రమమైతే నేనే కూల్చివేస్తానన్నారు. నా ఫామ్ హౌస్ అక్రమమైతే ఆధారాలాలతో రావాలన్నారు. అప్పుడు నేనే దగ్గరుండి కూల్చివేయిస్తానన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. నా ఫామ్ హౌస్ బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ లో లేదని, 111 జీవో పరిధిలో ఉందన్నారు. ప్రస్తుతం ఈ జీవో అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉ ందన్నారు. దాన్ని 20 ఏళ్ల క్రితమే నిర్మించానని చెప్పారు.

నా ఫామ్ హౌస్ విషయంలో అధికారుల నుంచి ఎలాంటి నోటీసులు రాలేదన్నారు. తన ఫామ్ హౌ స్ ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో లేదని తాను ఇది వరేకే ప్రెస్ మీట్ పెట్టి చెప్పినా పదే పదే తనపై ఆరోపణలు చేస్తున్నారని అందువల్లే నిజాలను ప్రజలకు వివరించేందుకు మళ్లీ మీడియా ముందుకు వచ్చానన్నారు.

ఇల్లీగల్ నిర్మాణాలు ఎవరిదైనా కూల్చాల్సిందేనన్నారు. అది తనదైనా కేటీఆర్, హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి ఎవరిదైనా కూల్చాలన్నారు. పార్టీ తానొక్కడినే మారలేదని, చాలా మంది అటు ఇటు వెళ్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు.

తాను ఓ బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తిగా భవనాన్ని నిర్మించినప్పుడే అన్ని అనుమతులతోనే నిర్మించానన్నారు. ప్రభుత్వ మ్యాప్ ల్లో కూడా తన ఫామ్ హౌస్ ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో లేదన్నారు. ఒక వేళ ఈ నిర్మాణం అక్రమమని నోటీసులు ఇస్తే కూల్చివేస్తానన్నారు.



### కేబీఆర్ పార్కు చుట్టూ

## రోడ్ల విస్తరణ..!

### ట్రాఫిక్ సమస్యకు చెక్.. ప్రభుత్వం కీలక నిర్ణయం..!

హైదరాబాద్,అక్టోబర్ 04

తెలంగాణ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరా బాద్‌లోని కేబీఆర్ పార్కు చుట్టూ రోడ్ల విస్తరణకు అనుమతి ఇచ్చింది. అండర్ పాస్ ఫ్లైఓవర్ల నిర్మాణానికీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు శు క్రవారం పరిపాలన అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు జంక్షన్ల అభివృద్ధికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు రూ.826 కోట్లు కేటాయించింది. రూ.421 కోట్లతో తొలి దశలో జూబ్లీచెక్ పోస్టు వద్దనున్న పార్కు ఎంట్రన్స్ జంక్షన్లు అభివృద్ధి చేయనున్నారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్, క్యాన్సర్ ఆసుపత్రి జంక్షన్‌ను అభివృద్ధి చేయనున్నారు. కాగా, హైద రాబాద్ మహా నగరానికి కేబీఆర్ పార్క్ నడిబొడ్డుగా మారింది. నగరంలోని ప్రధాన ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ పార్కు నుంచే వెళ్లాలి. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లోని



గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాలను కలిపే ముఖ్యమైన రహదారులు కేబీఆర్ పార్క్ నుంచి ఉ న్నాయి. దీంతో పలు ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న కేబీఆర్ పార్కు చుట్టుపక్కల రోడ్లన్నీ ఎప్పుడు రద్దీగా ఉంటాయి. ఈ నేపథ్యంలోనే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు కేబీఆర్ పార్కు చుట్టూ రోడ్ల విస్తరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు అని తేలిపోయింది - హరీశ్ రావు



మహబూబాబాద్, అక్టోబర్ 04: పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు.. ఆయన మొనగాడు కాదు మోసగాడు అని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది.

కొమరెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క - సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడు లెక్క మాట్లాడిండు. కానీ ఇప్పుడు ఆయన మోసగాడు అని తేలిపోయింది. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తా అన్నాడు. ఇప్పుడు సప్పుడు లేదు. మొత్తం రుణమాఫీ అయ్యింది రాజీనామా చేయ్ హరీష్ రావు అని సవాల్ విసిరిండు. మరి రుణమాఫీ అయితే ఇంత మంది రైతులు ధర్నాకు ఎందుకు వచ్చారు..? పాలకుర్తి మండలంలోనే 4314 మందికి రుణమాఫీ కాలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. రాష్ట్రంలో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. మిగతా వారికి కాలేదు అన్నడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా కొందరికి పూర్తిగా రుణమాఫీ కాలేదు.

రకరకాల కారణాలతో రుణమాఫీ ఆపే ప్రయత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. 31 సాకులు పెట్టి రుణమాఫీ ఎగబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. రేవంత్ మోసగాడు అని రైతులు, ప్రజలు అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.రాష్ట్రంలో బాలికలకు, మహిళలకు భద్రత కరువైందని మాజీ మంత్రి హరీష్ రా వు ఆరోపించారు.

భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరి స్తోందని శుక్రవారం ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడలేదని, ఫలితంగా ప్రతిరోజూ రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట అత్యాచార ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయని ఆరోపించారు.

## ఆటోను ఢీకొన్న కారు..ఆటో డ్రైవర్ మృతి

**ఒకరికి తీవ్ర గాయాలు**



చౌటుప్పల్,అక్టోబర్ 4(నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ స్టేజీ వద్ద జాతీయ రహదారి 65పై ఆటోను కారు ఢీ కొనగా వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి. మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఆటో ఓనర్ కం డ్రైవర్ మిట్టపల్లి నరసింహ(46) చిట్యాల నుండి హైదరాబాద్ కు వెళుతుండగా చౌటుప్పల్ మండలం ఎలగిరి గ్రామ స్టేజి వద్ద చౌటుప్పల్ నుండి హైదరాబాద్ కి వెళ్తున్న కారు ఆటోను వెనుక నుండి ఢీకొనగా ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఆటోలో ప్రయాణిస్తున్న బర్ల లక్ష్మమ్మ అనే ప్రయాణికురాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనపై చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియంను ప్రారంభోత్సవం



చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్

చౌటుప్పల్,అక్టోబర్ 4(నిజం చెపుతాం):

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, అన్నారు.శుక్రవారంచౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ దేవస్థానం కు ఎదురుగా ఉన్న హెచ్ఎండి వెంచర్ పక్కన శుక్రవారంఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియంను చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేటితరం విద్యార్థులు,యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా బాక్స్ క్రికెట్ స్టేడియం ను నిర్మించిన ప్రొప్రైటర్ చెరుకు రాకేష్ గౌడునుఅభినందించారు. క్రీడలతో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు.ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,తాడూరి పరమేష్ గౌడ్,అంతటి బాలరాజు గౌడ్,గోశిక కరుణాకర్, జ్ఞానేశ్వర్, మునుకుంట్లసత్యనారాయణ గౌడ్, యువకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎన్నారై మండల విశ్వనాథం



చౌటుప్పల్,అక్టోబర్ 4(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మండల విశ్వనాథం(ఎన్నారై) అండగా నిలిచారు.కరోనా లో ఉడుగు ధనలక్ష్మి భర్త ఉడుగు కృష్ణ చనిపోయాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న భర్త చనిపోవడంతో ధనలక్ష్మి కుటుంబ పోషణ, కూతురు చదువు ఇబ్బందిగా మారింది.సొంత గ్రామానికి చెందిన ధనలక్ష్మి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్న విశ్వనాథం ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.శుక్రవారం విశ్వనాథం పంపించిన 20 వేల రూపాయల నగదును విశ్వనాథం ట్రస్ట్ సభ్యులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ధనలక్ష్మి కూతురు చదువుకు తన వంతు సహకారం అందిస్తానని విశ్వనాథం తెలిపారు.ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబానికి చేయూత అందిస్తానని విశ్వనాథం పేర్కొన్నారు.ఆర్థిక సహాయం అందించిన విశ్వనాథంను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో వలికి దిలీప్,బట్టపోతు వినోద్,సాతిరి విశ్వచందర్, అనుమాండ్ల ముఖేష్, తూర్పునూరి గిరి,సాతిరి రాజు,సుంకరి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ రాజశేఖర్ రాజు హెచ్చరిక: పార్కింగ్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు



మిర్యాలగూడ అక్టోబర్ 4 (నిజం న్యూస్)

ఈరోజు, 04.10.2024న, మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు గారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ టూ టౌన్ పియస్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున గారు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ %ా×% మోహన్, మరియు ట్రాఫిక్ సిబ్బంది, టూ టౌన్ పియస్ సిబ్బంది తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసి బస్ స్టాండ్ లో ఆటో డ్రైవర్లతో మీటింగ్ నిర్వహించారు.ఈ మీటింగ్ లో, డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, జనానికి ఇబ్బంది కలిగించే విధంగా పార్కింగ్ చేయవద్దని, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని హెచ్చరించారు. లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే, ఆటోలకు నెంబరింగ్ కనిపించే విధంగా ఉండాలని, ప్రతి ఒక్కరు తమ ఆటోకు సంబంధించిన పేపర్లను కలిగి ఉండాలని మరియు ఆటోలు ఇష్టానుసారం నిలపకుండా ఇతరులకు ఇబ్బంది కలగచేయకూడదని వారికి తెలియజేశారు.

ఇట్లు, పి. నాగార్జున ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మిర్యాలగూడ టూ టౌన్ పియస్

# ప్రభుత్వంమారినా అభివృద్ధికి నోచుకోని యాదగిరిగుట్ట

- **రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం కానీ పట్టణంలో అభివృద్ధి శూన్యం**
- **రాష్ట్రంలో ప్రజా పాలన కాదు ప్రజా వ్యతిరేఖ పాలన**
- **బీజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



యాదగిరిగుట్ట, అక్టోబర్ 4( నిజంచెపుతాం)

రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా భక్తుల పూజలు అందుకుంటున్న యాదగిరిగుట్టలో కొండపైన మాత్రమే అభివృద్ధి ఆగిపోయిందని, పట్టణంలో కనీసం రోడ్లు కూడా సరిగా లేవని బిజెపి శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన యాదగిరిగుట్ట మండలం మైలారుగూడెంలో బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డితో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని, యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇండ్లు, భూములు కోల్పోయిన వారికి కొందరికి ఇప్పటికీ పరిహారం అందలేదని, కొండ కింద భక్తుల కోసం అనేక అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని అన్నారు. ఈ విషయాలన్నింటిపై ముఖ్యమంత్రికి లేఖ రాయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో సగం మంది రైతులకు ఋణమాఫీ జరగలేదని, ఋణమాఫీ తప్పించుకోవడం కోసం ఏ చిన్న అవకాశం దొరికినా ప్రభుత్వం రైతులను మోసం చేయడానికి చూస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే సాంకేతిక సమస్య అనే సాకుతో కాలయాపన చేస్తుందన్నారు.రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వాలు మనగడ సాగించలేదని,అది గుర్తుంచుకోవాలని అన్నారు. రైతులకు సంవత్సరానికి 15000 రూపాయల రైతుబంధు, ఋణమాఫీ,కౌలు రైతులకు కూడా రైతు భరోసా,వరికి బోనస్ లాంటి అనేక హామీలిచ్చి వారి ఓట్లతో గద్దెనెక్కి రైతులనే మోసగించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా అసలు 31 వేల కోట్ల ఋణమాఫీ ఎలా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఋణమాఫీపై పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చనందుకు రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లాడుతూ హైడ్రా అనేది దుర్మార్గమైన చర్య అని, కోట్ల రూపాయలను దండుకునే కృత్రిమ ప్రాజెక్టు అన్నారు.మేనిఫెస్టోలో లేని అంశాలను అంత వేగంగా చేస్తున్నారు కానీ ఇచ్చిన హామీలను మాత్రం తుంగలో తొక్కారని దుయ్యబట్టారు.హైడ్రా పైన ఇంతవరకూ అఖిలపక్ష సమావేశం గానీ, అసెంబ్లీలో చర్చ గానీ లేకుండానే పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గమని పేర్కొన్నారు.బీజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, అదేవిధంగా మోడీ వల్ల భారత్ ప్రపంచంలో విశ్వ గురుగా తయారైందని అన్నారు. కావున విద్యావంతులు, మేధావులు, రైతులు, ఉద్యోగులు అందరూ కూడా 88000002024 నెంబర్ కు మిస్ట్ కాల్ ద్వారా పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం,చంద్రమౌళి,ప్రభాకర్ , బోనగిరి శ్యామ్,నరేష్, రాజిరెడ్డి, లెంకలపల్లి శ్రీను ,సురేష్, నవీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



మిర్యాలగూడ అక్టోబర్ 4 (నిజం న్యూస్)

మిర్యాలగూడలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈరోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, సిద్ధు, ఇతర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన నూకల వేణుగోపాల్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన 6 గ్యారంటీల అమలుతో పాటు, ఇలాంటి సంక్షేమ పథకాలను ముందుకు తీసుకురావాలని, అభివృద్ధి పథంలో రాష్ట్రం దూసుకుపోతున్నదని తెలిపారు.ఎమ్మెల్యే గారి సారధ్యంలో మిర్యాలగూడ అభివృద్ధి పథంలో సంక్షేమ మార్గంలో పయనిస్తుందని ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు.సిద్ధు నాయక్ మాట్లాడుతూ, "ఈరోజు ఇచ్చిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ వల్ల ఆడపడుచుల కళ్లలో ఆనందం చూసాము. ఈ చెక్కులు దసరా కానుకగా వచ్చాయి, ఇది చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి చెక్కులు ఇంకా ముందుకు వస్తాయని నమ్ముతున్నాను. మిర్యాలగూడలో అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో ఇలాంటి సంక్షేమ పథకాలు దూసుకుపోతున్నాయి'' అని అన్నారు.

ప్రధాన విశేషాలు:

కార్యక్రమం: కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

స్థానిక నాయకులు: నూకల వేణుగోపాల్ రెడ్డి, సిద్దు

పాల్గొనిన ఇతర నాయకులు: బిఎల్ఆర్ బ్రదర్స్

ముఖ్యాంశం: 6 గ్యారంటీల అమలుతో పాటు సంక్షేమ పథకాలు

ఈ కార్యక్రమం రాష్ట్రంలోని అభివృద్ధికి మరింత గుణాత్మక మార్గం చూపుతున్నది.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన ను విజయ వంతం చేయాలి

**మునినాయక్ మేరావత్.**

తిరుమలగిరి సాగర్ అక్టోబర్ 4నిజం న్యూస్ :-

మండలంలోని కృష్ణపట్టే ప్రాంతంలో గత 2నెలల నుంచి జరుగుతున్న పైలేట్ ప్రాజెక్ట్ భాగంగా నెల్లికల్ లో రెవిన్యూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డి, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, %మీూా% జయవీర్ పర్యటన ను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి వ్యవస్థ ను ఎత్తివేసి, కొత్తగా %=ా=% (రైట్స్ ఆఫ్ రికార్డ్ ) చట్టాన్ని తీసుకొొచ్చి భూమాత లో భాగంగా ప్రత్యేక పైలేట్ ప్రాజెక్ట్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తిరుమలగిరి సాగర్ మండలాలన్ని ఎంపిక చేసిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన వెంటనే గత 2నెలల నుంచి ఐదు గ్రామాలు నెల్లికల్, చింతల పాలెం, జమ్మన కోట, తిమ్మాయి పాలెం, తూనికి నూతల రెవిన్యూ గ్రామాలలో ఐదు రెవిన్యూ టీములు గా భూసర్వే చేస్తున్నారనిన్నారు. అదేవిధంగా రైతులు కాస్తూ, ఖబ్జా లో ఉన్నవారికి న్యాయం జరుగుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ను రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోని దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్



చౌటుప్పల్,అక్టోబర్ 4(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతని ప్రతిష్టాపించి ఘనంగా పూజలు చేశారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గారు వచ్చి పూజలు చేశారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం ఆర్య వైశ్యా సంఘం అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త మరియు మంచికంటి భాస్కర్ గుప్త,సోమార సత్తయ్య గుప్త,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,దాచేపల్లి శ్రీనివాస్,నాంపల్లి శ్రీనివాస్,బొబ్బిళ్ళ మురళి,తడకమల శ్రీనివాస్,ఉప్పల కృష్ణ మరియు విగ్రహ దాత కామిశెట్టి వెంకటేశం గుప్తతదితరులు పాల్గొన్నారు.

## టి ఎస్ సి వి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్.శ్రీనివాస్



నియామక పత్రం అందజేసిన టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమ

చౌటుప్పల్,అక్టోబర్ 4(నిజం చెపుతాం):

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం శుక్రవారం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొని,టి ఎస్ సి వి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆర్.శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా పోచంపల్లి మండల కేంద్రానికి చెందిన రావుల శ్రీనివాసుస్ ను తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు.నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు టీఎస్ సి వి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలని అప్పగించిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామికి హృదయపూర్వక ధన్యవాదాములు తెలుపుతూ,నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముసం చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి,శ్రీరామ్ నరసింహ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీను నాయక్ ను సన్మానించిన షేక్ కైసర్



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్4,(నిజంచెపుతాం):

సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియమితులైన కరంటోతు శ్రీను నాయక్ మొదటి సారి జనగాం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,నాయకత్వంలో మండల కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తాను అని,ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలందరికీ అందచేయటమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళతాను అని అదేవిధంగా మండలంలోని ప్రతి సమస్యలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తాను అని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మండల యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు నేరడి నర్సింహ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకయ్య,లింగస్వామి,నాగులపల్లి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## రద్దు చేసిన రైళ్లను వెంటనే తిరిగి ప్రారంభించాలని అఖిలపక్ష కమిటీ తరపున వినతి పత్రం అందజేత



ఆలేరు అక్టోబర్ 4 (నిజం చెపుతాం)

రైల్వే ప్రయాణికుల సమస్యల కోసం మీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు స్థానిక రైల్వే మాస్టర్ వికాస్ కుమార్ కు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగినది. సెప్టెంబర్ 23వ తేదీ నుండి సికింద్రాబాద్ విజయవాడ సెక్షన్ల మధ్య రైల్వే అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంగా ఐదు రైళ్ళను రద్దు చేయడం జరిగినది ఇందులో కాకతీయ ఎక్స్ప్రెస్,గోల్కొండ ఎక్స్ప్రెస్,భాగ్యనగర్ ఎక్స్ప్రెస్,సిర్పూర్ కాగజ్నగర్ ఎక్స్ప్రెస్,పుష్పుల్ రైళ్ళను రద్దు చేయడం వకన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ, ముఖ్యంగా దసరా దీపావళి పండుగల ఉన్న సందర్భంగా సామాన్య ప్రజలు ప్రయాణించడానికి ఎలాంటి రైలు సౌకర్యం లేకుండా రైల్వే అధికారులు నిర్ణయం తీసుకోవడం అఖిలపక్ష కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాట్లు తెలిపారు. వెంటనే రైల్వే అధికారులు స్పందించి సామాన్య ప్రజలు ఉపయోగించే రద్దు చేసిన రైళ్లను వెంటనే పునఃప్రారంభించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం,కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్,చెక్క వెంకటేష్,ఎండి. సలీం,నంద గంగేష్,వడ్డమాను నరేందర్,బాంబే రవి,పంగ రవి, మోరీగాడి అశోక్,రచ్చ రామ్ నరసయ్య,బేతి కృష్ణ హరి,సముద్రాల సత్యం, ఎక్కిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం అక్టోబర్4,(నిజం చెబుతాం):సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం 2 రెండు నెలల క్రితం ప్రమాదవశాత్తు కిందపడి కాలు ప్యాక్చర్ అయ్యింది. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల భిక్షాన్ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ్మ,జక్కిడి ధన్వంత రెడ్డి,జక్కిడి యాదిరెడ్డి,ఎడ్ల సత్తయ్య బొడ్డుపల్లి బిక్షమయ్య, తదితరులు,పాల్గొన్నారు.

## నూతన రెడీమేడ్ షాప్ ను ప్రారంభించిన నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్4 (నిజంచెపుతాం):

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతన రెడీమేడ్ బట్టల షాపును ప్రారంభించిన నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ్మ.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు,సీనియర్ నాయకులు గునిగంటి రాజు,ఉప్పల రాజయ్య,అందే యాదయ్యయాదవ్, గొల్లూరి భుక్షపతి వివిధ పార్టీల నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పు సత్యనారాయణ మరణం చాలా బాధాకరం



మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్4,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు సత్యనారాయణ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 20 ఇరవై వేల,రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్రి నరసింహ్మ,జక్కిడి ధన్వంత రెడ్డి, తెలంగాణ బిక్షం,వడ్డేపల్లి రాములు, సోమనబోయిన చందు యాదవ్,రాసాల వెంకటేశం,పానుగోతు పాండు నాయక్, బొడ్డుపల్లి గాలయ్య,చింతకింది ఉష, తదితరులు,పాల్గొన్నారు.

## సర్వేల్,మర్రిగూడ గ్రామాలలో మంచినీటి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల్ల కృష్ణా రెడ్డి



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్4,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు,మర్రిగూడ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల్ల కృష్ణా రెడ్డి తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి రాజు,ఈసం పరమేష్,చిలక రాజు లక్ష్మయ్య,వేముల శేఖర్ రెడ్డి, గుత్త కృష్ణా రెడ్డి,శ్రీమోజు హరి,కొండ లింగస్వామి హెల్పరాజు పద్మ స్వామి,ఎల్లంకి జంగయ్య,వెల్లంకి వెంకటేశం,తదితరులు,పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు ప్రారంభోత్సవాలు







వ్యాపార అభివృద్ధి దినదినాభివృద్ధి చెందాలని ఆశిస్తున్న నేతలు

మిర్యాలగూడ అక్టోబర్ 4 (నిజం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు వ్యాపార సంస్థలు, వాణిజ్య సమయాల ప్రారంభోత్సవాల్లో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొన్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి వ్యాఖ్యలు వ్యాపార రంగం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని, ప్రారంభించిన వ్యాపార వాణిజ్య సమయాలు విజయవంతంగా నడవాలని, యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభించాలని కోరుతున్నామని ఎంపీ రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంస్థలు ప్రజలకు సేవలు అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని, దాని ద్వారా మిర్యాలగూడలో కొత్త అవకాశాలు సృష్టవుతాయని చెప్పారు.

బిఎల్ఆర్ ఆకాంక్షలు.. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మాట్లాడుతూ, ప్రారంభోత్సవాలు విజయవంతంగా జరగాలని, ప్రారంభించిన వ్యాపార సంస్థలు బాగా పుష్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ వాణిజ్య సమయాలు స్థానిక వ్యాపారవేత్తల పటిష్ఠతకు తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు.

డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఆశయాలు

నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఈ వ్యాపార వాణిజ్య సంస్థలు రోజురోజుకు అభివృద్ధి చెందాలని, వ్యాపార రంగం లోకల్ యువతకు, ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆశిస్తున్నామని తెలిపారు. "ఈ సంస్థలు స్థానిక ప్రజలకు మంచి సేవలు అందిస్తాయి" అని ఆయన ఆకాంక్షించారు.

స్కైలాబ్ నాయక్ హాజరు.. స్కైలాబ్ నాయక్ కూడా ఈ ప్రారంభోత్సవాలలో పాల్గొని, కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు.

## మిర్యాలగూడ మండలంలో రహదారికి సమీపంలోని చెట్ల తొలగింపు



కాకునూరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమం

మిర్యాలగూడ అక్టోబర్ 4 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలంలో ఆలగడప నుండి ముల్కల కాలువ వెళ్ళు ఆర్ అండ్ బి రహదారిపై రోడ్డు వెంబడి ఉన్న చెట్లను దట్టంగా ఉండటంతో అవి ప్రమాదకరంగా మారడంతో కాకునూరి విజయ్ కుమార్ గారు తన సొంత డబ్బులతో చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రహదారిపై రోజూ జాల్వాయి తండా, రాయినిపాలెం, ముల్కల కాల్వ గ్రామాల ప్రజలు వాహనాలపై ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండటంతో విజయ్ కుమార్ స్వయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్, పులి లక్ష్మీనారాయణ, చిట్టబోయిన గురవయ్య, గంధం రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలగాని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, "కాకునూరి విజయ్ కుమార్ గారి సేవలు అభినందనీయం. ప్రజల ప్రయోజనార్థం రహదారికి సమీపంలోని చెట్లను తొలగించడం గొప్ప సాహసం. ఇది ప్రజల భద్రతకు ఉపయోగకరమైన చర్య" అని తెలిపారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ, తన సొంత నిధులతో ఈ పనిని పూర్తి చేయడం తనకు సంతోషకరమని, ఈ రహదారిపై భద్రతను పెంపొందించడమే తన లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల నుండి ప్రశంసలు అందుకుంది, విజయ్ కుమార్ గారి ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజలకు మరింత సౌకర్యాన్ని అందించే దిశగా ఒక ముందడుగుగా నిలిచింది.

## మిర్యాలగూడలో ఆరంభమైన ఆర్ పి చికెన్ సెంటర్





మిర్యాలగూడ అక్టోబర్ 4 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఈరోజు %=ూ% చికెన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ చిలుకూరి బాలు, టౌన్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "వ్యాపారంలో నిలదొక్కుకోవాలంటే నిబద్ధత, కష్టపడటం అత్యవసరం. మీ వ్యాపారం దేదీప్ మౌనంగా అభివృద్ధి చెందాలని, భగవంతుడి ఆశీస్సులు ఎప్పుడూ మీ వెంట ఉండాలని కోరుకుంటున్నాను. ఇలాంటి వ్యాపారాలు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి," అని అన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ అంబటి వెంకటకృష్ణ, యువ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధనావత్ నాగు నాయక్, వంగాల శ్రీనివాసరెడ్డి, పసుపులేటి సైదులు, ఒంటెద్దు లక్ష్మారెడ్డి, బిక్షం నాగరాజు, పుల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, సత్యం, రాచూరి సాయి తేజ, నారాయణ, నాగరాజు, రవీందర్ సహా ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, (బిఎల్ఆర్) బ్రదర్స్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో డీ.జే వి.ఎం. ఫ్యాషన్ హబ్ ప్రారంభోత్సవం



మిర్యాలగూడ అక్టోబర్ 4 (నిజం న్యూస్)

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బస్టాండ్ పరిధిలో డీజే మహేష్, డీజే వినోద్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన డీజే వి.ఎం ఫ్యాషన్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావూరి రవీందర్ నాయక్ హాజరై దుకాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా లావూరి రవీందర్ నాయక్ మాట్లాడుతూ, "వ్యాపార రంగం మెరుగుపడి, మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రతి కొత్త వ్యాపారం ఆదరణ పొందుతూ స్థానిక ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆశిస్తున్నా" అని అన్నారు. అలాగే, ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ ప్రజా సేవకుడు మరియు సీనియర్ నాయకుడు జవహర్లాల్ నాయక్, బెట్ట తండా గ్రామ మాజీ సర్పంచ్ సరోజ లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టినప్పుడే బంగారు భవిష్యత్తు: శోభారాణి




మిర్యాలగూడ అక్టోబర్ 4 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: నేటి సమాజంలో ఆడపిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే బాల్య వివాహాలు అరికట్టడం అనివార్యం అని ఆశ్రిత సంస్థ కోఆర్డినేటర్ శోభారాణి తెలిపారు. శుక్రవారం, స్థానిక మిర్యాలగూడలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శోభారాణి మాట్లాడుతూ, "చిన్నతనంలో ఆడపిల్లల పెళ్లి చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. చిన్న వయసులో తల్లిగా మారడం వల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు సంభవించే అవకాశముంది. అందువల్ల, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లి చేసుకోవాలి. బాల్య వివాహాలకు పాల్పడితే చట్ట ప్రకారం శిక్షించబడతారు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బాలల పరిరక్షణ కమిటీ కోఆర్డినేటర్ రమణి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న వివిధ సంఘాలు బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమానికి కమ్యూనిటీ సోషల్ వర్కర్ కవిత, చిన్న రాయుడు, ఝాన్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జై కొండల్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా బాల్య వివాహాల ప్రబల అనుభవాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, అందుకు సంబంధించి చట్టాలు మరియు ఆరోగ్య ప్రభావాలపై స్పష్టత ఇవ్వడం లక్ష్యం.

# చాట, చీపిరితోనే శుభ్రం చేస్తారా..?





వస్తున్నారని ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణ లోపం కారణంగా క్యాజువాలిటీ వార్డులు అపరిశుభ్రంగా దర్శన మిస్తున్న పట్టించుకునే నాధుడు లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు విధులు నిర్వహించాల్సిన పారిశుధ్య కార్మికుల కన్నా, విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు తక్కువగా విధుల్లో పాల్గొంటున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. చీపురు, చాటలు, తప్ప ఏ ఆధునిక పరికరాలు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యం లోపించడం వల్ల దోమలు బెడద పెరిగిందని గతంలో, ఎలుకలు సంకరిస్తున్న ఘటనలు చూసామని అయినా ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి పర్యవేక్షణ లోపం వల్ల పారిశుధ్య కార్మికులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల దారుణం అన్నారు. కొంతమంది సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, దొంగతనాలకు పాల్పడుతున్నారని అటువంటి వారిపట్ల సానుకూలంగా వ్యవహరించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి

## ఏజెల్ సంస్థ పారిశుధ్య నిర్వహణపై ఆరోపణలు

ఏలూరు అక్టోబర్ 4( నిజం పత్రిక ప్రతినిధి) : ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి రోజు వేల మంది రోగులు, సహాయకులు వస్తుంటే పరిశుభ్రత పాటించకుండా నిర్లక్ష్యం

### మీడియాపై సెక్యూరిటీ సిబ్బంది ఆగడాలు

ఆసుపత్రిలోని పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కొరత, వంటి అంశాలపై ఫోటోలు తీస్తున్న వీడియో పెట్టినందులపై మీకు పర్మిషన్ ఎవరు ఇచ్చారు, ఫోటోలు తీయడానికి వీలు లేదు అంటూ సెక్యూరిటీ సిబ్బంది దౌర్జన్యాలకు దిగుతున్నారు. ఆసుపత్రి పరిరక్షణ అధికారి చర్యలు తీసుకొని ఆసుపత్రిలో పారిశుధ్యం సెక్యూరిటీ సిబ్బంది పనితీరును మెరుగుపరచాలని ఆసుపత్రి లోని రోగులు కోరుతున్నారు.

## కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం



నెరేడుచెర్ల అక్టోబర్ 3 నిజం చెపుతాం న్యూస్:

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం పతాకాన్ని నేరేడుచర్ల లోని అరబండి భవన్లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ రెండు న ఆత్మగౌరవం, సమానత్వం, కులం నిర్మూలన, లక్ష్యాలతో సంఘం ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్టోబర్ 2 నుండి 7 వరకు వారోత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య ఎడ్ల సైదులు నీలా రామ్మూర్తి డి జానకి రాములు రాము శ్రీను గుర్రం. యేసు పాల్గొన్నారు.

## మాన్విత ప్లానర్స్ ఆఫీస్ ప్రారంభం



నెరేడుచెర్ల అక్టోబర్ 3 నిజం చెపుతాం న్యూస్:

నెరేడుచర్ల పట్టణంలోని మున్సిపాలిటీ బజార్ నందు నూతన0గా మాన్విత ప్లానర్స్ కార్యాలయం ను మున్సిపల్ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మరియు మున్సిపల్ కమీ షనర్ అశోక్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినిగం చేసుకోవాలని అన్నారు. తదనంతరం మాన్విత ప్లానర్స్ యజమానురాలు సట్టు కావ్య ఛైర్మన్ మరియు కమిషనర్ కు ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో %ఖఅఖుట% జిల్లా నాయకుడు చిలకరాజు శ్రీను, రావుల సైదులు, మరియు మాన్విత ప్లానర్స్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు

## కోదాడలో ఆర్ ఆర్ ఫ్యామిలీ దాబా రెస్టారెంట్, ప్లే జోన్ ప్రారంభం




కోదాడ, అక్టోబర్ 04(నిజం చెపుతాం)

వినియోగదారులకు రుచిక రమైన ఆహార పదార్థాలను విక్రయించి వారి మన్ననలు పొందాలని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణానికి సమీపంలోని అశోక్ నగర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్, ఆర్ ఫ్యామిలీ దాబా రెస్టారెంట్, మరియు ప్లే జోన్ ను వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబు, దాబా నిర్వాహకులు వాకా ప్రసన్న కుమార్ రెడ్డి లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రెస్టారెంట్ కి వచ్చే వినియోగదారులకు రుచి, సూచి, శుభ్రతతో కూడిన బిర్యాని, ఆహార పదార్థాలను విక్రయించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అదేవిధంగా క్రీడాకారులకు అధునాతన సౌకర్యంతో క్రికెట్ ఆడేందుకు ప్లే జోన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. క్రీడాకారులకు ఈ ప్లేస్ జోన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కందుల చంద్రశేఖర్, సామినేని రమేష్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

కోదాడ, అక్టోబర్ 04(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలో శుక్రవారం సాయంత్రం సూర్యాపేట రోడ్ లోని శ్రీ రాజ్యలక్ష్మి సీడ్స్ %ం% ఫెస్టిసైడ్ షాప్ యొక్క పై అంతస్థు నందు ప్రభుత్వ నిషేధిత "అందర్-బాహర్" పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా కోదాడ టౌన్ సీఐ రాము ఆదేశానుసారంగా టౌన్ ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బంది తో వెళ్ళి రైడ్ చేయగా పోలీసు వారి రాకను పసిగట్టిన ముగ్గురు వ్యక్తులు పారిపోగా, బానోతు రూప్లా, చింతల నాగేశ్వరరావు, బాణోతు బాలు, పాయలి వెంకటేశ్వర్లు, బాణోతు వీరన్న అనే వారు పట్టుబడినారు. వారి వద్ద నుండి రూ. పదివేల రెండు వందల రూపాయలు నగదు, మూడు మొబైల్ ఫోన్లు స్వాదీనం చేసుకోవటం జరిగింది. పారిపోయిన ఇంటి యజమాని ముక్కా వేణు, నరసింహారావు, విజయ్ అనే వారితో సహ మొత్తం (8) మంది పై కేసు నమోదు చేసినట్లుగా కోదాడ టౌన్ సిఐ రాము తెలిపారు.

## సీఎం చంద్రబాబుకి మూడు లక్షల విరాళం అందజేసిన మోడరన్ అధినేత డాక్టర్.జి.వి.రావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 4..నిజం చెపుతాం న్యూస్..

ఇటీవల వరదల వల్ల నష్టపోయిన విజయవాడ ప్రజల సహాయార్థం రామచంద్రపురం పట్టణానికి చెందిన మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి. వి. రావు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ గా మూడు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జి. వి.రావుతో కొద్దిసేపు ముచ్చటించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తో మోడరన్ విద్యాసంస్థలకు ఉన్న అనుబంధాన్ని, జి.వి.రావుకు గతంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున అందజేసిన స్వరవేద పురస్కారం గురించి సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.అనంతరం మోడరన్ ఫౌండేషన్ ద్వారా రావు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను సీఎం అభినందించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ.... తమ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు ,మోడరన్ సంస్థల శ్రేయోభిలాషులు అలాగే మోడరన్ మేనేజ్మెంట్ తరఫున ఈ విరాళం సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మోడరన్ అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి, తెలుగు యువత అధ్యక్షుడు అక్కల రిశ్వంత్ రాయ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడ్జెట్ ప్రవేశపెట్టాలి.. స్థానిక బకాయిలు విడుదల చేయాలి

**పౌరసంక్షేమ సంఘం డిమాండ్**



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 4: గత ఐదేళ్లతప్పిదాలను సరిదిద్దు తున్నామని 2024-25వార్షిక బడ్జెట్ లేకుండా కూటమి ప్రభుత్వాన్ని నడపుతున్న తీరు తగదని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. రాష్ట్రంలో 126 స్థానిక పట్టణ సంస్థలుండగా 31నగర పంచాయితీ లు 78మున్సిపాలిటీ లు 17కార్పోరేషన్లకు చెందిన జనరల్ నిధు లను రూ.10వేల కోట్ల వరకు ప్రభుత్వ శాఖల పనులకు మళ్లించడం వలన స్థానిక ప్రగతి పాలన నిర్వీర్యంగా వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయ భవనాల ఆస్తి కుళాయి పన్ను బకాయి రాష్ట్ర వ్యాప్తంగా రూ.2,500 కోట్ల మేరకు బకాయి వుందన్నారు.మూడు నగరాల్లో స్మార్ట్ సిటీ బకాయి రూ 800కోట్లు నిలిచిపోయాయన్నా రు. కాకినాడ నగర పాలక సంస్థ జనరల్ నిధులనుండి మళ్లిం చిన ప్రభుత్వ బకాయి లు రూ.200 కోట్లు స్మార్ట్ సిటీ పెండింగ్ రూ.250 కోట్లు ప్రభు త్వ భవనాల ఆస్తి పన్ను కళాయిపన్ను బకాయి రూ.60 కోట్లు వెరశి రూ.510 కోట్ల పై మేరకు వుందన్నారు. చెత్తపన్ను రద్దు భారాన్ని ప్రభుత్వం వహించకుండా స్థానిక ప్రభుత్వా లపై భారం పెట్టడం వలన ప్రతి నెల రూ.33 కోట్ల రూపాయల భారం పడిందన్నారు. స్థానిక రోడ్లు నిర్మాణం వీధి దీపాల నిర్వహణ కమాండింగ్ సెంటర్ పర్యవేక్షణ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణం నిలిచి పోవడం వలన కాకినాడ జిల్లా కేంద్రం ప్రగతి ఎండమావిగా వుందన్నారు. స్థానిక నిధులు బకాయిలు విడుదల చేయాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు డిమాండ్ చేశారు. విలీన గ్రామాల సమస్యతో రెండేళ్లుగా ఎన్నికలు జరపకపోవడం వలన ఆర్థిక సంఘం నిధుల్లో నగరానికి రూ.20కోట్ల కోత ఏర్పడిందన్నారు. ప్రభుత్వ భవనాలకు వాటి అదనపు కట్టడాల నూతన నిర్మాణాలకు ఆస్తివిలువ ఇంటిపన్ను విధింపు చేయకపోడం ఆదాయం 12% శాతం పెంపుదలకు చేపట్టాల్సిన చర్యలు లేక తీవ్ర ఆర్థికనష్టం వాటిల్లుతోందన్నారు. ప్రభుత్వ వార్షిక బడ్జెట్ లో స్థానిక పట్టణాల బకాయిలు చెల్లించే అజెండా చేర్చాలని కోరారు. కార్పోరేషన్ ఆర్థిక మాంద్యం పరిష్కరించాలన్నారు.

## దసరా దర్శనం రూ.20లు తగదు!!రూ.10కి తగ్గించాలి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 4: బాలత్రిపుర సుందరి ఆలయంలో అమ్మవారి దర్శనానికి 20 -30 - 50 రూపాయల వంతున ధరలు ప్రవేశపెట్టిన దేవాదాయ శాఖ సామాన్యుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకోక పోవడం తగదని పౌర సంక్షేమ సంఘం ఒక ప్రకటనలో పేర్కొంది. దశమి సందర్భంలో పది రోజులు అమ్మవారి దర్శనానికి రావాలంటే మనిషికి రూ.200 వంతున ఖర్చు చేయాల్సి రావడం దురదృష్టకరంగా వుందన్నారు. ధర్మ దర్శనం ప్రక్రియ అన్ని వేళల్లోనూ సమంజసంగా నిర్వహణ చేయడం లేదన్నారు. పూర్తి వ్యాపార వస్తువుగా ఆలయాన్ని పూజల పేరిట టిక్కెట్ల పేరిట దాతల పేరిట శ్రీమంతుల ఆలయంగా ప్రవేశం చేస్తున్న తీరు దురదృష్టకరంగా వుందన్నారు. ధరల ప్రభావం వలన రోజు వారీ దర్శనానికి ఆలయం లోపలికి రాలేక పోతున్న దుస్తితితో బయటి నుండి ధ్వజస్థంభానికి గోపురానికి దణ్ణం పెట్టుకుని వెళ్ళిపోతున్న వారు అధికంగా ఉన్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరల తరహాలో దేవాలయాల దర్శనం ధరలు సామాన్య భక్తులకు అందుబాటులో లేకుండా తయారయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సనాతన ధర్మం పట్ల ఆసక్తి వుంటే సామాన్యులు దర్శనం చేసుకునే 20రూపాయల టిక్కెట్ ను, 10 రూపాయలకు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలయం తెరిచినప్పటి నుండి ద్వారాలు మూసే వరకు ధర్మ దర్శనం మార్గాన్ని అతి సామాన్య భక్తుల కోసం అందుబాటులో ఉంచే నిర్వహణ వుండాలన్నారు. అమ్మ వారి ఆలయానికి వచ్చే ఆదాయంతో బయటి స్థలాలు కొనుగోలు చేసి వృద్ధ ఆశ్రమాలు, అన్న పూర్ణ కేంద్రాలు నెలకొల్పే ప్రణాళికలు చేపట్టాలని, ఆలయం ముందు కోనేరు ను ఆధ్యాత్మిక పార్కుగా వృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి రాజకీయ పార్టీలకు అతీతంగా రాజకీయ పార్టీల సభ్యత్వం లేని ఆధ్యాత్మిక ప్రముఖులతో ధర్మకర్తల మండలి ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలన్నారు. ధర్మ దర్శనం అయినా, టిక్కెట్ ధర ప్రవేశం అయినా భక్తులందరికీ అమ్మవారి గర్భాలయం నుండి ఒకే గడప వద్ద ఏ మార్గంలో వచ్చినా అందరికీ ఒకేతీరున దర్శనం చేసుకునే ప్రగతి ప్రణాళికలు కల్పించడం, సనాతన ధర్మానికి ప్రతీకగా వుంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి దేవాలయంలోనూ టి టి డి వరకు ధర్మకర్తల మండలి నియామకం భక్తుల దర్శనం ఒకే తీరుగా ఉండాలన్నారు. సనాతన ధర్మం అంటే ఆదర్శప్రాయంగా అమలు చేయాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు కోరారు.

## కులాలకు అతీతంగా దసరా వైభవం



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా) అక్టోబర్ 4: కుల, మత, వర్ణ భేదాలకు అతీతంగా కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, పెదపూడి గ్రామంలో పలువురు వైసీపీ కార్యకర్తల కోరిక మేరకు, పెదపూడిలో కాకర యేసుబాబు ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ కనకదుర్గ అమ్మవారి మండపాన్ని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నరాల శ్రీను, రమణ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహాన్ని, మండపాన్ని ఆయన సందర్శించి అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి కరకుదురు గ్రామం దుర్గా నగర్ వద్ద, దుర్గాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారిని దర్శించుకోని, ప్రత్యేక పూజలు నిర్వహించారుల్. పెదపూడి మండల నాయకులు ఆయా అమ్మవారి పూజా క్రతువుల్లో వెంట ఎంపీటీసీ సమ్మంగి దుర్గాప్రసాద్, పెదపూడి మండలం బీసీ కన్వీనర్ పప్పు సింహాచలం,మార్ని కామరాజు చౌదరి, కాకర్ల సాయిబాబు, మార్ని పెద్దబాబు, తేల శ్రీనివాస్, పంపన వెంకటరమణ, అందుగుల అబ్బు, వార్డు మెంబర్ తిమ్మ శ్రీనివాస్, సమ్మంగి వీరబాబు, దుంగ దుర్గాప్రసాద్, బొగ్గుల సత్తిబాబు, మీసాల నాగరాజు, పందిరి సూర్యప్రకాష్, పప్పు జానీ ఉడత రాజు, దొండపాటి గావిద్, ఇందుకుపల్లి కాటయ్య, వందే సతీష్, కరకుదురు సర్పంచ్ ఉండు సత్యనారాయణ, పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, గ్రామ కన్వీనర్ తెమ్మనబోయిన గోవిందరాజు, వల్లూరు పట్టాభి, యేంద్రు సుబ్బారావు, సుంద్రు సత్యనారాయణ, గుండ ఫకీర్ రావు, అడబాల సత్యనారాయణ,పప్పునిది ఆదినారాయణ, లిక్కర్ సత్తిబాబు, ఆలయ కమిటీ సభ్యులు మద్దూరి ఆదినారాయణ, అల్లం బాబులు, అల్లం గంగాధర్, సాన రాజు, అడబాల బుజ్జి భక్తులు, వైసీపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రంగంపేట మండలం కోటపాడు గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక దోపిడీ లోగుట్టు బ్రహ్మ ఎరుకా






నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 5:తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, కోటపాడు చివారు బిఎస్ఆర్ కంపెనీ ప్లాంట్ దగ్గర్లోనే గతంలో ఇసుక రాంపును వేసి, పలు రోడ్ల అభివృద్ధికి ఇసుకను ఉపయోగించవలసి ఉండగా, స్థానిక విఆర్ఓ చోద్యం చూస్తున్నాడా అంటూ గ్రామస్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పర్మిషన్ లేకుండా, బిల్లులు లేని లారీలతో ప్రముఖ కాంట్రాక్టర్ ఇసుకను అక్రమంగా దోచుకు పోతుంటే, సంబందించిన స్థానిక అధికారులు చోద్యం చూస్తున్నారా...! లేక ఆమ్యామ్యం మత్తులో తులతూగుతున్నారా...? అన్నది స్థానిక గ్రామస్థుల విమర్శ... గత వైసీపీ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు కూటమి ప్రభుత్వం బట్టబయలు చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ప్రభుత్వంగా పనిచేస్తూ ప్రజాస్వామ్య పాలన అందిచే దిశగా నడచు కొంటుంటే, గత ప్రభుత్వంలో పనిచేసిన గుంట నక్కలు, ఇంకా కక్కుర్తి దిశగానే నడుచుకుంటూ, ప్రజా సొమ్మును కొల్లగొడుతున్నాయని స్థానిక కోటపాడు గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా డేరింగ్ %ం%డెసింగ్ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి చొరవ చూపించి, కోటపాడు నుండి అక్రమ ఇసుక తరలింపు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు గైకొని, ఇసుక దోపిడీ చేసి, అక్రమ ఇసుక దోపిడీ రవాణా వెనుక ఉండి నడిపించిన సంభందించిన శాఖల అధికారులపై కలెక్టర్ ప్రవంతి వారితో మాట్లాడి, చర్యలు గైకొనాలని కోటపాడు గ్రామస్తులు కోరుతున్నారు.

## చాటపర్రు సచివాలయం జూనియర్ అసిస్టెంట్ గా గోరంట్ల శ్రీరామ్ బాధ్యతల స్వీకరణ



ఏలూరు అక్టోబర్ 4( నిజం పత్రిక ప్రతినిధి) : చాటపర్రు సచివాలయం జూనియర్ అసిస్టెంట్ గా గోరంట్ల శ్రీరామ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత ఐదేళ్లుగా వట్లూరు గ్రామపంచాయతీలో విధులు నిర్వహించిన ఆయన చాటపర్రు సచివాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా చాటపర్రు సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన చాటపర్రు సర్పంచ్ గుడిపూడి రఘు ని కలిసారు. ఈ సందర్భంగా వట్లూరు పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాస్, చాటపర్రు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వర్మ అభినందించారు. ఈ సందర్భంగా చాటపర్రు సచివాలయం సిబ్బంది, వట్లూరు సచివాలయం సిబ్బంది పుల్లారావు, నాగేంద్ర, జయ బాబు, కుమారస్వామి ,ఈశ్వరరావు, ప్రసాద్, శుభాకాంక్షలు తెలిపారు.

## పెదపాడు ఎంపీడీవో గా అనిల్ జామ బాధ్యతల స్వీకరణ



ఏలూరు సెప్టెంబర్ 4( నిజం పత్రిక ప్రతినిధి) : దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం ఎంపీడీవో గాఅమీర్ జమ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మండలంలోని పలువురు కార్యదర్శులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తోటగూడెం కార్యదర్శి ఎం. వెంకటేశ్వరరావు, వట్లూరు కార్యదర్శి ఎం శ్రీనివాస్, పెదపాడు కార్యదర్శి డి వినోద్ కుమార్, ఏపూరి కార్యదర్శి వీర శివయ్య, అప్పన వీడు కార్యదర్శి సిహెచ్ పద్మారావు, పాత ముప్పర్రు కార్యదర్శ వి భవాని, తాళ్ల గూడెం కార్యదర్శి తంబి కుమార్ ఎండిఓ కార్యాలయం సిబ్బంది ఈ సందర్భంగా ఎంపీడీవోకు బొకేలతో స్వాగత శుభాకాంక్షలు తెలిపారు

## వారాహి శక్తి పీఠంలో శుక్రవారం గాయత్రి అవతారం



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) అక్టోబర్ 5: కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లలమామిడాడ మేదరపేట నందు సిరిమాత నిర్వహిస్తున్న వారాహి శక్తి పీఠంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రులలో భాగంగా రెండవ రోజు అమ్మవారిని వేదమాత గాయత్రి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా వారాహి శక్తిపీఠం అమ్మ సిరిమాత మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి కనకదుర్గ అమ్మవారు ఈ నవరాత్రులలో వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని, అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని ప్రతి ఒక్కరు అమ్మవారిపై భక్తితో నమ్మకాన్ని కలిగి ఉంటే అమ్మదయ అందరి పైన ఉంటుందని తెలిపారు. వారాహి పేటలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు భక్తులచే అమ్మవారికి చీర సారి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నల్లమిల్లి శ్రీనివాస బామిరెడ్డి భవాని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ప్రతి ఒక్కరు అమ్మవారికి సారే ఉత్సవంలో పాల్గొని సారే %=వంజూవష్వేవ౹% అనుగ్రహం పొందాలని కోరారు.. కార్యక్రమంలో భవాని భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత మెరుగైన ఆర్టీసీ సేవలు

**ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



పార్వతీపురం అక్టోబరు 4(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రజలకు మరింత మెరుగైన ఆర్టీసీ సేవలు అందించేందుకు అంత కృషి చేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ లో కొత్త బస్సు ను ప్రారంభించారు. పల్లెలకు ఆర్టీసీ సేవలు మరింతగా విస్తరించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని ఆయన ఆర్టీసీ అధికారులు సూచించారు అనంతరం ఆర్టీసీ ఆవరణను పరిశీలించారు డిపో అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆర్టీసీకి పూర్వ వైభవం వచ్చేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కనకదుర్గ, మరియు టిడిపి నాయకులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబర్ 04 (నిజం చెపుతాం ప్రతినిధి) : వన్ దన్ వికాస్ కేంద్రాల ద్వారా గిరిజనులు ఉత్పత్తి చేసిన వస్తువులకు బ్రాండింగ్ కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆ దిశగా గిరిజన ఉత్పత్తులకు మంచి ప్యాకింగ్ చేసి వాటికి మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని వన్ దన్ వికాస్ కేంద్రాల పనితీరుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వన్ దన్ వికాస్ కేంద్రాలన్నీ (వి.డి.వి.కె) బాగా పనిచేయాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో ఒక మోడల్ వన్ దన్ వికాస్ కేంద్రం ఉండేలా విడివికెలను తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకు అవసరమైన మెషినరీ, శిక్షణ తదితర అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని మంజూరుచేస్తామని వివరించారు. గిరిజనులు పండించిన పంటలకు అదనపు ఆదాయం సమకూరాలని, విడివికె



ఉత్పత్తులకు మంచి ప్యాకింగ్ చేసి, వాటికి మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.సత్యం నాయుడు, పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎల ఏపీఓలు మురళి, చినబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడు కి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించిన న్యాయస్థానం

జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్

పార్వతీపురం అక్టోబరు 4(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా చినమేరంగి పోలీసు స్టేషనులో 2019 వ సంవత్సరంలో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడుకు సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణ 7 సంవత్సరముల జైలు శిక్ష మరియు రూ. 20,000 /-లు జరిమానా విధిస్తూ అక్టోబర్ 4న తీర్పు వెల్లడించినట్లుగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ తెలిపారు.

వివరాల ప్రకారం :

పార్వతీపురం మన్యం జిల్లా, జియ్యమ్మవలస మండలం,పెదమేరంగి గ్రామం నకు చెందిన పల్లా ధర్మారావు ని అదే గ్రామానికి చెందిన ముద్దాయి అయిన బంటు లోకనాథంఏనాని పాతకక్షలు కారణంగా ధర్మారావు తలపై ,మర్మాంగం పై గాయపరిచాడని పిర్యదుచేయగా అతని పిర్యాదు మేరకు చినమేరంగి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెం . 71/2019, యు/ ఎస్ 307, 326 ఐపిసి గా అప్పటి ఎస్ఐ బి.శివప్రసాద్ కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసును అప్పటి ఎల్విన్ పేట సిఐ



డి.వి. జె రమేష్ కుమార్ దర్యాప్తు చేసి, నిందితుడు ని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తి అయ్యే విధంగా చినమేరంగి పోలీసువారు చర్యలు చేపట్టగా, నిందితుడు పై నేరారోపణలు రుజువు కావడంతో సదరు నిందితుడు కి 7 సంవత్సరముల జైలు శిక్ష మరియు 20,000/- రూపాయల జరిమానా విధిస్తూ సీనియర్ సివిల్ జడ్జి( ఏ ఎస్ జె) కోర్ట్ జడ్జి ఎస్.అరుణ శుక్రవారం నాడు తీర్పు వెల్లడించారని తెలిపారు. ఈ కేసులో నిందితుడు పై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు గొర్లి వెంకటరమణ వాదనలు వినిపించగా, పాలకొండ డిఎస్పీ ఎం.రాంబాబు పర్యవేక్షణలో చినమేరంగి ఎస్ఐ పి.అనీష్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ సియెచ్. లలిత, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు.

ఈ కేసులో నిందితుడుకి శిక్షపడే విధంగా పోలీసువారి తరుపున వాదనలు వినిపించిన స్పెషల్ పి.పి గొర్లి వెంకటరమణ ,అప్పటి దర్యాప్తు అధికారి అయిన డి.వి.జె.రమేష్ కుమార్ సిఐ, ఎస్ఐ బి.శివప్రసాద్,చినమేరంగి ఎస్సై పి.అనీష్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ సియెచ్. లలిత ని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ అభినందించారు.

## జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ప్రభుత్వాలు మానుకోవాలి - సుప్రీంకోర్టు




నిజం న్యూస్ బ్యూరో (కాకినాడజిల్లా)అక్టోబర్ 5: ప్రభుత్వాలను విమర్శించడం జర్నలిస్టుల హక్కు. విమర్శించినంత మాత్రాన కేసులు పెట్టడం తప్పు. అభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్ట్‌పై యూపీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ ఐ ఆర్ కాఫీ ను పరిశీలిస్తూ సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

## ఏలూరు హేలాపురి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




ఏలూరు అక్టోబర్ 4( నిజం పత్రిక ప్రతినిధి:

ఏలూరు హేలాపురి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సి ఆర్ ఆర్ రెడ్డి కళాశాల లో లయన్ కానాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపు 35 యూనిట్స్ రక్తం తలసీమియా పిల్లలు అవసరం నిమిత్తం ఏలూరు బ్లడ్ బ్యాంక్ వారికి అందించటం జరిగింది కార్యక్రమం లో లయన్ వి. వెంకటేశ్వరరావు,ఎం.శివరామకృష్ణ లయన్ శ్రీహరి కోటి పాల్గొన్నట్లు అధ్యక్షులు పొంగుపాటి వెంకటరమణ తెలిపారు.

## మూసీ ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లో ఆగదు

- **మూసీ పేరుతో జైకా నుంచి కేటీఆర్ వెయ్యి కోట్లు రుణం**
- **అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నరు**
- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

హైదరాబాద్,అక్టోబర్4(నిజం న్యూస్

మూసీ ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లో ఆగదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో హెచ్ఐసీసీ నోవాటెల్ లో జరిగిన “అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024” కు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ విధానాలపై మండిపడ్డారు.మూసీ పేరుతో జైకా నుంచి వెయ్యి కోట్లు రుణం తీసుకున్న కేటీఆర్, అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రాజకీయాలు తగదని ప్రతిపక్షాలకు సూచించారు.స్థిరమైన మౌళిక వసతుల నిర్మాణం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుంటున్నామని, గత పదేండ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ, సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్‌కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అందుకోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భవిష్యత్ సవాళ్ళను ఎదుర్కొనేందుకు, అభివృద్ధికి బలమైన పునాదులు వేయడంతో పాటు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చేసేందుకు అనేక మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నదని వివరించారు.హైదరాబాద్ దశ దిశను మార్చేందుకు తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పిన మంత్రి, అందులో భాగంగానే రోడ్లు, ఆర్ఓబీలు, ఆర్‌యూబీలు, కొత్త లింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని చెప్పారు. అంతేకాకుండా అర్బన్ ఏరియాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ సవాల్‌తో కూడుకున్నదని చెప్పిన మంత్రి, అందుకోసం ఎస్‌టీపీలు నిర్మించి మెరుగైన మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఓఆర్‌ఆర్ పరిధిలో దాదాపు 40 శాతం జనాభా నివసిస్తుందని, ఇది 2028 నాటికి 50 శాతం దాటే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా పట్టణ విస్తరణ, మౌళిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ మంత్రుల బృందమంతా కలిసి మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్,ఎఫీషియంట్,ఎఫెక్టివ్ డెలివరీ) వంటి ప్రణాళికలతో 19 ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఇప్పటికే బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయించడమే కాకుండా, ప్రపంచంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడానికి అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని వివరించారు కోమటిరెడ్డి.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## య శాఖ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు...



నిజం చెపుతం (గోపల్ పేట మండల బ్యూరో)%శీష్% 4 గోపాల్ పేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి బాలరాజు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి అనంతరం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అరటి పండ్లు, పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తిరుపతి యాదవ్ హర్య నాయక్, మండల మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మన్యం నాయక్ బొగ్గు శివ కుమార్ఎద్దుల గోపాల్ జాంగిర్ రాజు నల్లబోతు వెంకటేష వద్దేమన్ రవి సంత వెంకటయ్య లాలు ఈశ్వర్ వెంకటస్వామి లక్ష్మయ్యవెంకటేష్ బుద్ధారం మాజీ సర్పంచ్ వెంకటయ్య చెన్నూరు మాజీ సర్పంచ్ నాగరాజు శ్రీనివాస్ రెడ్డి శంకరయ్య అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఫోటోగ్రాఫర్లకు అండగా ఉంటా....

### -వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 04 (నిజం చెపుతాం)ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు.ఫోటో స్టూడియోలకు ఇన్సూరెన్స్ చేసి ఉంచండి.బ్యాంకు లోన్లు అందించేందుకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తా వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉండే ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ తరపున చేపట్టే సేవా కార్యక్రమాలు అభినందనీయమని..ఫోటోగ్రాఫర్ల అభ్యున్నతికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్లందరూ వారి ఫోటో స్టూడియోలకు ఇన్సూరెన్స్ చేసుకుని ఉండాలని దాంతో ఏదైనా ప్రమాదం సంభవించిన కుటుంబాలకు ఇబ్బంది ఉండదని ఆయన సూచించారు.ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొనే ఫోటోగ్రాఫర్లలో అవసరం ఉన్నవారికి బ్యాంకు రుణాలు సైతం మంజూరు చేయించేందుకు తనువంతులు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఫోటోగ్రాఫర్లకు భరోసా కల్పించారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్ లందరికీ కావలసిన కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కావలసిన స్థలాన్ని సైతం సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇలాంటి క్రీడలలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ పాల్గొనాలని క్రీడలు ఆడడం వలన దేహదారుద్యం సమకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చెడు వ్యసనాలను దరిచేరనివ్వకుండా ఉండాలని ఎవరు కూడా చెడు మార్గంలో వెళ్లి కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టకూడదని ఆయన ఫోటోగ్రాఫర్లకు సూచించారు..అనంతరం ఆయన క్రీడాకారులతోపాటు క్రికెట్ ఆడి కార్యక్రమాన్ని ప్రారంభించారు..కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఆంగ్లంలో డాక్టరేట్ పొందిన తాడిపర్తి ముచ్చు మారి సురేందర్

### - ఈ పీహెచ్డీ నాన్నకి, ఆంగ్లభాషాభిమానులకి అంకితం



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 04(నిజం చెపుతాం)పాలమూరు యూనివర్సిటీ ఆంగ్ల అధ్యాపకుడు సురేందర్ గ్రామీణ మధ్యతరగతి విద్యార్థులు ఆంగ్లాన్ని ఆహ్లాదంగా నేర్చుకోవాలి అనే ఉద్దేశంతో ఉస్మానియా యూనివర్సిటీలో యూస్ ఆఫ్ రిక్రియేషనల్ మెథడ్స్ ఫర్ ఎఫెక్టింగ్ యాన్ ఆట్టిటూడినల్ చేంజ్ ఇన్ సెకండరీ స్కూల్ లెర్నర్స్ ఆఫ్ వనపర్తి డిస్ట్రిక్ట్ ఏ సైకోలింగ్విస్టిక్ స్టడీ అనే అంశంతో ప్రొఫెసర్ సావిత్రిగారి పర్యవేక్షణలో ఆంగ్ల విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. ఆంగ్లంలో నెట్ సెట్ అర్హత సాధించి 2017లో పిహెచ్డి సీటు పొందిన సురేందర్ వనపర్తి విద్యార్థులు ఆహ్లాదంగా ఆంగ్లం నేర్చుకోవాలనే సంకల్పంతో ఈ పీహెచ్డీ చేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లా తాడిపర్తి గ్రామ వాస్తవ్యుడైన సురేందర్ తమ జిల్లా విద్యార్థుల కోసం పీహెచ్డీ చేయడం గర్వంగా ఉందని తాడిపర్తి గ్రామ సర్పంచ్ గుండ్రాతి పద్మమ్మ గారు, మాజీ సర్పంచ్ జోగు శాంతన్న గారు మరియు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. 'చదివినోడే ప్రపంచాన్ని జయిస్తాడు బిడ్డ అన్న నాన్న మాటలు నన్ను పీహెచ్డీ పూర్తి చేసేలా చేసింది. అమ్మానాన్నలు మా చిన్నతనంలో దేశం గుంపులో పనిచేయడానికి వెళ్లి, ఎన్నో కష్టాలు పడి మమ్మల్ని చదివించారు. గవర్నమెంట్ హాస్టల్స్ లో అరకొర వసతులతో చదివి, ఆంగ్లంలో మాట్లాడాలి అంటే భయపడే చాలామందిని తేలికగా మాట్లాడేలా చేయాలి అనే సంకల్పంతో ఈ పీహెచ్డి చేశాను. నా తల్లిదండ్రులకు, నాకు చదువు చెప్పిన గురువులకు మరియు నా పీహెచ్డీ గైడ్ ప్రొఫెసర్ సావిత్రి గారికి పాదాభివందనం 'అని సురేందర్ న్యూస్టుడేతో తెలిపారు.

## గొలుసు కట్టు వ్యాపారాలతో ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

### - న్యూట్రీషన్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయంటూ చీటింగ్ చేసిన ఇద్దరు వ్యక్తులపై, ఏజెంట్ల పైకేసు నమోదు:

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్:



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 4, (నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల కేద్రంలో న్యూట్రీషన్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసి అమ్మితే లాభాలు వస్తాయంటు ముగ్గురు వ్యక్తుల వద్ద 9,00,000/- రూపాయలు వసూలు చేసి చీటింగ్ చేసిన ఇద్దరు వ్యక్తుల పై, ఏజెంట్ల పై కేసు నమోదు చేయడం జరిగిందని, ఇలాంటి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తంగళ్ళపల్లి మండలం బద్దనపల్లి గ్రామానికి చెందిన బొజ్జ లక్ష్మణ్, లాస్య అను వారు ఇల్లంతకుంట గ్రామంలో ప్రిన్స్ న్యూట్రిషన్ సెంటర్ షాపును నడుపుతూ ఉండగా ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట గ్రామానికి చెందిన సావనపల్లి శైలజ వైఫ్/ఆఫ్ బాబు వీరి ద్వారా అదే గ్రామానికి చెందిన జెట్టి విజయలక్ష్మి వైఫ్/ఆఫ్ బాబు వీరి ద్వారా అంతగిరి గ్రామానికి చెందిన వల్లంపట్ల సుమలత వైఫ్/ఆఫ్ తిరుపతి అను వారు ప్రతి రోజు ప్రిన్స్ న్యూట్రిషన్ సెంటర్ కి వెళ్లి న్యూట్రీషన్ షేక్ తాగుతుండగా ఈ క్రమంలో బొజ్జ లక్ష్మణ్, లాస్యలు వారితో హెర్బల్ లైఫ్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసి వాటిని అమ్మి సేల్స్ పెంచినట్లు అయితే ప్రతి నెల 50 వేల రూపాయల ఆదాయం వస్తుందని, ఒకవేళ ఒక సంవత్సరం వరకు ఇట్టి ప్రొడక్ట్స్ అమ్ముడు పోకపోతే తిరిగి మీ డబ్బులు మీకు వస్తాయని లక్ష్మణ్, లాస్య లు నమ్మించగా ఒక్కక్కరు 3,00,000/- రూపాయల విలువగల న్యూట్రిషన్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేయగా, వీరి దగ్గర దాదాపు 8 నెలలు గడిచిన ఇట్టి ప్రొడక్ట్స్ ఎవరు కొనక పోయేసరికి రిటర్న్ పెట్టి డబ్బులు ఇప్పించ గలరని వెళ్లి లాస్య, లక్ష్మణ్ లను అడగక లాస్య, లక్ష్మణ్ లు ఇంకా సంవత్సరం కాలేదు టైం ఉంది అని నమ్మబలకాగా కొన్ని రోజుల తరువాత మళ్ళీ వెళ్లగా సంవత్సరం దాటింది వీటిని రిటర్న్ తీసుకోవడం జరగదని పై ముగ్గురిని లాస్య, లక్ష్మణ్ లు మోసం చేయగా సావనపల్లి శైలజ పిర్యాదు మేరకు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో లాస్య, లక్ష్మణ్ లతో పాటుగా ఏజెంట్ల పైకేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గొలుసు కట్టు స్కీమ్స్ పేరుతో ప్రొడక్ట్స్ కొనుగోలు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయంటూ మోసాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, గొలుసు కట్టు స్కీమ్స్ ల పేరుతో మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని వారిపై చట్టాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఒకేసారి మూడు ప్రభుత్వ కొలవులను సాధించిన యువకుడు

### - మామను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ కోలువులను కొట్టిన అల్లుడు



తంగళ్లపల్లి, అక్టోబర్ 04(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన కోల వినయ్ కుమార్ ఒకే సారి మూడు ప్రభుత్వ కొలువులను సాధించాడు. తన మామ అయిన పసుల స్వామి పౌర సరఫరాల అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. అతన్ని ఆదర్శంగా తీసుకొని ఈ కొలువులను సాధించానని కోలా వినయ్ కుమార్ తెలిపారు. మా మామని ఆదర్షంగా గా తీసుకొని ప్రిపరేషన్ లో ఉంటూ స్కూల్ అసిస్టెంట్ సోషల్ లో జిల్లా 10 వ ర్యాంక్ ,ఎస్జిటి జిల్లా ర్యాంక్ 38 , వసతి గృహ సంక్షేమ అధికారి జోనల్ ర్యాంక్ 58 సాధించాడు. ఈ కొలువులు తన తండ్రి, మామ స్వామి ల నిరంతర ప్రేరణతో సొంత నోట్స్,కోచింగ్ లేకుండా పక్క ప్రణాళికతో, రోజు వారి మోక్ టెస్ట్ రాయడం వల్ల సాధ్యం అయిందని అన్నారు.తదుపరి గ్రూప్ 1 కూడా సాధించి సమాజానికి మరింత సేవ చేయాలని ఆశిస్తున్నానని తెలిపాడు.మూడు ఉద్యోగాలు సాదించినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ పసుల శేఖర్ గ్రామస్తులు అభినందించారు.

## సివిల్ హాస్పిటల్ ని సందర్శించిన ఆర్వీ కర్ణన్

### - ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచన



సిరిసిల్ల ,అక్టోబర్ 04 (నిజం చెపుతా%శీ%)ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన దవఖానను వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ శుక్రవారం పరిశీలించేందుకు రాగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పుష్పగుచ్చం అందించి, స్వాగతం పలికారు. అనంతరం ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ ను పరిశీలించి, రోజూ ఎంత మంది ఓ.పి వస్తుందని పరిశీలించారు.ఇందులో భాగంగా సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఎస్ డి సి రాధాభాయ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్, డీ ఎంహెచ్ఓ వసంత రావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటా



వనపర్తి మండలం రిపోర్టర్ 04(నిజం చెపుతాం)వ్యక్తిగత వాహన చోదకుడు వెంకటేష్ గౌడ్ కుటుంబానికి భరోస వెంకటేష్ గౌడ్ తల్లి అలివేలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే తన వ్యక్తిగత వాహన చోదకుడు వెంకటేష్ గౌడ్ తల్లి మృతి చెందిన వార్త తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు శుక్రవారం పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి అలివేలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైవర్ వెంకటేష్ గౌడ్ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

### - కార్మికులకు పని బారం తగ్గించి పెండింగ్ వేతనాలు అందించాలి:
### - సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్:



రాజన్న సిరిసిల్ల జిల్లా, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు సిబ్బంది పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్ లో పడకలకు అనుగుణంగా సిబ్బందిని నియమించి కార్మికులకు భారం తగ్గించాలని, కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలను అందించే విధంగా ఆ చర్యలు తీసుకోవాలని, కార్మికులకు సంబంధించి అన్ని సమస్యలపై అధికారులు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో పలు డిమాండ్ లతో హాస్పిటల్ సూపరిండెంట్ లక్ష్మీనారాయణకి కలిసి సమస్యలు తెలియజేసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ, జిల్లా హాస్పిటల్లో, హాస్పిటల్ పరిసరాలలో ప్రతి రోజు చెత్తా, చెదారం వ్యర్థాలను శుభ్రం చేస్తూ, రోగులకు సపర్యలు చేస్తూ సేవలందిస్తున్న సానికేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు కార్మికుల పట్ల కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. హాస్పిటల్ లో పడకలకు అనుగుణంగా కార్మికులు లేకున్నా కూడా పని భారంతో కార్మికులు అన్ని పనులు చేస్తున్న కూడా కొంత మంది స్టాఫ్ నర్సులు, హెడ్ సిస్టర్లు కార్మికులు పని చేయడం లేదని కార్మికులను చులకన చేసి మాట్లాడుతూ, ఇబ్బందులకు గురి చేస్తూ వేధిస్తున్నారన్నారని, హాస్పిటల్ సూపరిండెంట్ గారు వెంటనే కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్ లో పడకలకు అనుగుణంగా సిబ్బందిని నియమించి కార్మికులకు పని భారం తగ్గించాలని, కార్మికులకు ఆరోగ్య కరమైన సమస్యలు వస్తే సత్వరమే మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు రేపటి కనీస సదుపాయాలు కనిపించాలని కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలు, ఇతర సమస్యల నుండి వెంటనే పరిష్కరించాలని లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, పద్మ, నాగమణి, దేవలక్ష్మి, తిరుపతి, దేవరాజు, లలిత, రేణ, మమత, శేఖర్, మహేందర్, శ్రీనివాస్, శశికళ, రమాదేవి, ఇందు, సుజాత, అంజయ్య, ఇందు, పోచయ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు బ్రహ్మాచారిణి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు



వేములవాడ,అక్టోబర్ 4,(నిజం చెపుతాం) ్ణములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తి పుణ్యావాచనం, అంకురార్పణ, కలశ స్థాపన, కలశ ప్రతిష్ట, గాయత్రి హవనం తదితర కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం శ్రీస్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి లలితా సహస్రనామ సహిత చతుష్షష్టి పూజలను ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు. దేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ రాజరాజేశ్వరీ దేవి బ్రహ్మచారిణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పది రోజులపాటు అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్ర గంట, కుష్మాండ, స్కంద మాత, కాత్యాయిని, కాళరాత్రి, మహాగౌరి, శ్రీ రాజరాజేశ్వరి సిద్దిదా అవతార అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. దేవీ నవరాత్రి ఉత్సవాల ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జిత సేవలైన కళ్యాణం, కుంకుమ పూజలు, అభిషేకాలు, అన్న పూజలను అధికారులు రద్దు చేశారు.

## ఫ్యామిలీ డీటెయిల్స్ సర్వే వివరాలు పకడ్బందీగా సేకరించండి



### - జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్
### - సిరిసిల్ల ఐదో వార్డులో ఫ్యామిలీ డిజిటల్ సర్వే పరిశీలన

సిరిసిల్ల,అక్టోబర్ 04(నిజం చెపుతా%శీ%)ఫ్యామిలీ డీటెయిల్స్ సర్వే వివరాలు పకడ్బందీగా సేకరించాలని జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం మున్సిపల్ ఐదో వార్డులో కొనసాగుతున్న ఫ్యామిలీ డిజిటల్ సర్వేను జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ శనివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేలో భాగంగా అధికారులు, సిబ్బంది సేకరిస్తున్న వివరాలు, పత్రాలు పరిశీలించి, పలువురు స్థానికులతో మాట్లాడారు. అధికారులు, సిబ్బంది ప్రతి కుటుంబం వివరాలు తీసుకోవాలని, జనన, మరణ వివరాలు అప్డేట్ చేయాలని సూచించారు. ఫోటోలు తీసుకోవాలని సూచించారు.ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఎస్ డి సి రాధాభాయ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పరమేశ్వరి ఉత్సవ కమిటీ వారి దుర్గామాత మండపం వద్ద అన్న ప్రసాద వితరణ



తంగళ్లపల్లి అక్టోబర్ 4, (నిజం చెపుతాం) శ్రీ పరమేశ్వరి దేవి ఉత్సవ కమిటీ తంగళ్ళపల్లి వారి ఆధ్వర్య%శీ%లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గర్రెపల్లి వెంకన్న వర్ష దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులను ప్రజా ప్రతినిధులను నిర్వహకులు గర్రెపల్లి వెంకన్న దంపతులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీలు పడిగెల మానస రాజు, గజబీంకార్ రాజన్న, మాజీ సర్పంచులు అంకారపు అనిత రవీందర్, కోడం సంధ్యారాణి, నాయకులు జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామ గౌడ్, రాపల్లి ఆనందం, పెద్దురి తిరుపతి, బండి లక్ష్మణ్, ముంద్రాయి దేవయ్య, మండప నిర్వహకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాధవనగర్ లో దేవి నవరాత్రి ఉత్సవాలు



చెన్నారావుపేట్ రిపోర్టర్ అక్టోబర్ 4(నిజం చెపుతాము ) ఎల్లాయిగూడెం కాలనీ 2 మాధవనగర్ లో దేవి నవరాత్రి (దుర్గమ్మ )ఉత్సవాలు నిర్వహించడం జరిగినది.. ఈ సందర్భంగా రూపిక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ యొక్క దేవి నవరాత్రి ఉత్సవాలు మాధవనగర్ లో ఈ సంవత్సరం తో 5 ఐదు వ సారి నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు దుర్గ మాత ఆశీస్సులు అందరికి ఎల్లప్పుడూ ఉండాలని ఆడపడుచులు అందరు బతుకమ్మ సంబురాలు సంతోషంగా చేసుకోవాలని. రాబోయే విజయదశమి కి ప్రజలు అందరు విజయాలు సాధించాలని కోరుకుంటూన్నా నని తెలిపారు ..ఈ కార్యక్రమం లో విగ్రహ ధాత జల్లే బాలకృష్ణ - రాజేశ్వరి దంపతులు.. సౌరపు సాంబరాజు. పోతరాజు రవి వర్మ. సధిరం వినయ్ భాస్కర్.మంచాల జై రామ్ .భాషపాక పున్నం. పోతారాజు దిలీప్. ప్రసన్న కుమార్. హరినాధ్. వాసు పృథ్వీ రాజ్. అజ్జు. గ్రామ పెద్దలు మహిళ లు చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# గోదావరిఖని:తిలక్ నగర్ గోలి వాడలో రోడ్డు వెడల్పు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే



రామగుండం అక్టోబర్ 4 (నిజం చెపుతాం) గోదావరిఖని: పట్టణంలోని తిలక్ నగర్,గోలివాడలో శుక్రవారం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్,44వ డివిజన్ కార్పొరేటర్ ముస్తఫాతో.. కలిసి,రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ..రోడ్ల వెడల్పు కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్ని మౌలిక వసతులు కల్పించి,ప్రజలకు మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. సుందరీకరణలో భాగంగా తిలక్ నగర్ సెంటర్ లో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్,నగర మేయర్ బంగి అనిల్ కుమార్,సింగరేణి జీ.యం. లలిత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బొంతల రాజేష్, టిపిసిసి కార్యదర్శి లింగస్వామి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,ముఖ్య అతిథులుగా విచ్చేశారు,ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,కార్పొరేటర్లు ముస్తఫా,దొంత శ్రీనివాస్,కొమ్ము వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,దీటి బాల రాజు,నాయిని ఓదెలు యాదవ్,కొప్పుల శంకర్,ప్రకాశ్,పొలసని శ్రీనివాస్,దాసరి విజయ్ కుమార్,దూలికట్ట సతీష్, డివిజన్ అధ్యక్షులు గొంతి వంశీకృష్ణ,ఎర్ర మధు, సిరిపురం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కె.వి.పి.ఎస్ 26 వ ఆవిర్భావ వారోత్సవాల వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్04,( నిజం న్యూస్) కె వి పి ఎస్, గిరిజన సంఘం ఆధ్వర్యంలోమహబూబాబాద్ పట్టణంలో 20వ వార్డు పత్తిపాక ఏరియాలో కెవిపిఎస్ 26 ఆవిర్భావ వారోత్సవాల వేడుకలు శుక్రవారం నిర్వహించడంజరిగింది .పతాకవిష్కరణ ఇల్లుటూరి లాలయ్య జెండా ఆవిష్కరణ చేసినారు. అనంతరం కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ అధ్యక్షతన, జరిగిన సభలో ముఖ్య అతిథులుగా.కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న పాల్గొని ప్రసంగించారు. మహాత్మా గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో 1998 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆత్మగౌరవం! సమానత్వం, కుల నిర్మూలనే లక్ష్యంగా కెవిపిఎస్ ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ పోరాటాల ఫలితంగా అనేక హక్కులనుసాధించుకున్నామని తెలిపారు ఇప్పటికే దేశవ్యాప్తంగామనువాదులుపెట్రేగిపోతున్నారని .మను వాదాన్ని మట్టుపెట్టాలని .సామాజిక న్యాయం దక్కాలని కెవిపిఎస్ దేశవ్యాప్తంగా అన్ని దళిత సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమాలునిర్వహించిందన్నారు. రాబోయే దళిత పేదల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమాలకు కెవిపిఎస్ ముందు ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఏరియా నాయకులు మందుల మహేందర్, అల్వాల ఆనంద్, ఎర్ర శ్రీనివాస్, నాథరి పరమేష్, పులిపాక నాగరాజు, గద్దల కృష్ణ, అల్వాల రత్నం, నాగభూషణం, గుర్రాల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి చేయూత



**- దాతల సహాయం మరువలేనిది:- సయ్యద్ వహీద్.**

ఏటూరునాగారం అక్టోబర్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన మంతెన మానస, సుమన్ గార్ల చిన్న కుమారుడు గగన్ పాముకాటుకి గురై ఎంజియం హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటూ నిన్న ఉదయం మరనించటం జరిగింది. తండ్రి మంతన సుమన్ దీన స్థితిలో సహాయం కోరగా ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సహాయ నిధి ఆధ్వర్యంలో దాతల సహాయంతో 5000 రూపాయలు సమాకూర్చి అట్టి రూపాయలు ఈ రోజు వారి ఇంటి వద్దకు వెళ్లి అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ మహమ్మద్ మున్నా, కార్యదర్శి మల్యాల పవన్, తాటి నీలాద్రి, పల్నాటి శరత్, దునికి నవీన్, రెడ్డి రోకేష్, తాటి వంశీ, రెడ్డి రామ్, పలక యశ్వంత్, అల్లంల చంటి యాదవ్, అత్మూరి రాంబాబు, అత్మూరి రవి గ్రామస్థులు పాల్గొన్నారు.

# మానుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల దుస్థితి గురించి ఎంపీ కి వివరించిన పూర్వ విద్యార్థులు.

**- వెంటనే స్పందించిన ఎంపీ పోరిక బలరాం నాయక్.**
**- సంబంధిత శాఖ డీఈ తో మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కావలసిన ఎస్టిమేషన్ తయారు చేయాలని ఆదేశం.**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కళాశాల నూతన భవనాలకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ.**
**- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్04,( నిజం న్యూస్). ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అభివృద్ధికోసం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి, పూర్వ విద్యార్థులు కలిసి శుక్రవారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ కలవడం జరిగింది. మహబూబాబాద్ కళాశాల చరిత్ర. అభివృద్ధి చేయాల్సిన అవసరం గురించి కూలంకుశంగా ఎంపీకి వివరించగా. ఆయన అనుకూలంగా స్పందిస్తూ. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలుస్తామని తప్పకుండ కళాశాల నూతన భవనాలకు నిధులు మంజూరు చేయిస్తానని. తెలిపారు.వెంటనే సంబంధిత శాఖ డి ఈ తో మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధి కి కావలసిన ఎస్టిమేషన్ తయారు చేసి ఇవ్వాలని ఆదేశించారు.మన జూనియర్ కళాశాల అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురలీనాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ గారల సహకారం తో అభివృద్ధి జరుగుతుందని ఆశీద్దాం.ఈ కార్యక్రమం లో మైస శ్రీనివాసులు, మామిడాల సత్యనారాయణ, డాక్టర్ డోలి సత్యనారాయణ, ఎస్.కె. జానీ,సోమ విష్ణు వర్ధన్, ఎన్.వెంకట్ రెడ్డి, మేడ వెంకట్, తోలేం



వెంకటేశ్వర్లు, రాచకొండ ఉపేందర్, అవునూరి రవి, రాచకట్ల రవి, మాజీ జడ్పిటిసి ఎండి. ఖాసీం, మోహన్, వెంకన్న, శ్రీనివాస రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ ఎస్ పి జాతీయ నాయకులు దుప్పేల్లి అనిల్ కుమార్ మాదిగ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04,( నిజం న్యూస్)మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పేల్లి అనిల్ కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఇటీవల వెలువడిన డీఎస్సీ ఉద్యోగ ఫలతాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పాటించకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడం మాదిగలను మోసం చేయడమే అన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మీద రాష్ట్రాలకు అధికారం ఇస్తూ తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసే విధంగా వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాల నియామకాలు చేయడం మాదిగలను వంచించడమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో మొదట తనే వర్గీకరణ అమలు చేస్తాను అని , అవసరం ఐతే గెజిట్ తీసుకువచ్చి వర్గీకరణ అమలు చేస్తాను అని చెప్పి ఈ రోజు మాటలు మార్చడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల ద్రోహిగా వ్యవహరిస్తూ , మాలల కోసమే. పనిచేస్తుందని దుయ్యబట్టారు, వర్గీకరణ వెంటనే అమలు చేయాలి లేని పక్షంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ నెల 9 వ తారీఖున జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలేపాక ఎల్లయ్య మాదిగఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడు,కత్తుల రేణుక మాదిగ ఎంఎంఎస్ ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు ,ఎండి రజియా , ఎం ఎస్ పి జిల్లాఅధ్యక్షురాలు,పోలేపాక ప్రవీణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార



ప్రతినిధి,అబ్బూరి వినోద్ రెడ్డివిహెచ్పిఎస్రాష్ట్రనాయకులు,చెలగోళ్ళ వెంకన్న వీహెచ్పీఎస్ విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడుఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు. రవి మాదిగవిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పొలేపాక. శంకర్ మాదిగ మిర్యాల. శ్రీనివాస్ మాదిగ కందిపాటి. వెంకటేష్ మాదిగ కందిపాటి. భిక్షపతి మాదిగ సంగేపొంగు. శ్రీనివాస్ మాదిగ బోడ.సుమిత్ర ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఇనుగుర్తి. మణెమ్మ గుండెల. సరిత ఎం ఎం ఎస్ జిల్లా నాయకురాలు మబ్బు. కవిత సీనియర్ నాయకులు రామరాజు పద్మ కోళ్ల. చంద్రకళ కుంట. రజిత ముదిరాజ్ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి మంద. సావిత్రి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్స్‌గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి శిక్షణ,అవగాహన కార్యక్రమం

రామగుండం అక్టోబర్ 4 (నిజం చెపుతాం) చిన్న నిర్లక్ష్యపు డ్రైవింగ్ కుటుంబ భవిష్యత్తు ను రోడ్డు పాలు చేస్తుంది. అతి వేగం ప్రమాదానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలి: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. శుక్రవారం రోజున రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో,అధికారుల వద్ద డ్రైవింగ్ విధులు, జనరల్ డ్యూటీ, బీడీ టీమ్,పిఎస్ఓ విధులు నిర్వహిస్తున్న 200 మంది సిబ్బందికి బెల్లంపల్లి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో డ్రైవర్స్ కి శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం కి రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ .,(ఐజి) ముఖ్య అతిథిగా వచ్చి డ్రైవర్స్ కి పలు సూచనలు,సలహాలు, జాగ్రత్తలు తెలపడం జరిగింది.మరియు డ్రైవర్స్ కి ప్రశంస పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....ఆరోగ్యం పై వ్యక్తిగత శ్రద వహించాలి వాకింగ్,యోగ వంటివి చేయాలన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సమయం దొరికినప్పుడు అన్ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, పిల్లలను బాగా చదివించాలని చాలా మంది పోలీస్ అధికారుల,సిబ్బంది పిల్లలు ఉన్నత స్థాయిలో అధికారులాగా ఉన్నారు. మీ పిల్లలను కూడా బాగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండేలా దిశనిర్దేశం చేయాలన్నారు. డ్రైవర్ లు విశ్రాంతి సమయంలో విశ్రాంతి తీసుకోకుండా అనవసరంగా సమయం వృధా చేసుకొని వాహనం నడుపు సమయం లో ఇబ్బందిగా వాహనం నడపకూడదు.డ్రైవర్స్ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్,ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ చూడాలన్నారు. ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుంది



అన్నారు.కాబట్టి ఒక చిన్న నిర్లక్ష్యపు కారణం వలన ప్రమాదం సంభవించి వారి కుటుంబ భవిష్యత్తు రోడ్డు పాలవడం జరుగుతుందన్నారు.వాహనంలో కూర్చొని ప్రయాణించునపుడు అలర్టుగా వుండి, పరిసరములు నిశితముగా గమనిస్తూ ముందుకు వెళ్ళవలెను.ఏలాంటి ఆనందమైన విషయం ఐనా, సంతోకరమైన విషయం ఐనా,బాధ కరమైన లేదా ఎలాంటి సమస్య ఉన్న వాహనం ఎక్కేవరకే ఉంచాలి.ఒక్కసారి డ్రైవింగ్ సీట్ లో కూర్చున్నాక పూర్తి స్థాయిలో దృష్టి డ్రైవింగ్ పైనే ఉండాలి లేకపోతే ఏదో ఆలోచనలో ఉండి వాహనం ప్రమాదానికి గురై అవకాశం ఎక్కువ.వాహనం నడిపేసమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడటం,ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించటం చేయరాదు.వాహనం ని ఇష్టనుసారంగా ఆపి, నిర్లక్ష్యంగా కూర్చొని పరిస్థితులు,పరిసరాలు గమనించకుండా,సెల్




ఫోన్ చూడటం లో కాని,పేపర్ చదవడం లో గాని నిమగ్నం కాకూడదు. సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి అదే విధంగా అధికారులకు కూడా తప్పనిసరిగా పెట్టుకునే విధంగా చెప్పాలి.అందరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.ప్రజలకు పోలీసులు ఆదర్శంగా ఉండాలి.ట్రాఫిక్ రూల్స్ పాటించకుండ పోలీస్ ప్రతిష్ట కి భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.ఏదైనా ఆరోగ్య,కుటుంబ సమస్యలు ఉన్నప్పుడు అధికారులకు తెలియ చేయాలి మీ స్థానంలో వేరొక డ్రైవర్ ని పంపడం జరుగుతుంది. చెప్పకుండా డ్రైవింగ్ కష్టపడుతూ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, బెల్లంపల్లి1టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య,ఆర్ఐ ఎం.టి.ఓ సంపత్,ఆర్ఐ వామన మూర్తి,ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైంది

**- వ్యవసాయ కూలీలకు 12 వేల సహాయం వెంటనే అమలుపరచాలి.**
**- పేదలకు అండ ఎర్రజెండా..**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు**

కురవి, నిజంచెపుతాం, అక్టోబర్, 04:ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు.శుక్రవారం కురవి మండలంలోని కందికొండ గ్రామ శాఖ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు వంగూరి వీరయ్య ఆవిష్కరించారు. కొర్ని మల్లమ్మ,అంబటి పూడి అనిల్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు,వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు.డబల్ బెడ్ రూమ్,దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను.ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య తేవడం లేదని అన్నారు.క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.వితంతులు,వృద్ధాప్య,వికలాంగుల పెంచిన పెన్షన్లను వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు.రైతు భరోసా తక్షణ విడుదల చేయాలని,ఉచిత కరెంటు,మహిళలకు ఆర్థిక సహాయం,వ్యవసాయ కూలీలకు 12 వేల సహాయం వెంటనే అమలుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 15వ తేదీ వరకు విస్తృతమైన పోరాటాలు




నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు.రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని అలాగే పెట్రోల్, డీజిల్ ధరలను కూడా పెరగడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పాలవుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ కారణంగా ఉద్యోగాలన్నీ ఊడిపోతున్నాయని ఉపాధి కష్టంగా మారిన ఈ పరిస్థితుల్లో కేంద్ర బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కందికొండ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి గ్రామ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కందికొండలో ప్రభుత్వ భూమిని కాపాడాలని వారన్నారు,ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టాలు చేయించుకున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వం ఆ భూమిని మరల ప్రభుత్వమే తీసుకోవాలని వారన్నారు.అనంతరం నూతన శాఖ కార్యదర్శి గా కొర్ని రాములు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య,పార్టీ మండల కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్,కట్లకృష్ణయ్య,పోతుగంటి మల్లయ్య,మాలోతు కిషన్,కొర్ని మల్లమ్మ, అనిల్,ఉప్పలయ్య,శ్రీను,పార్టీ సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానంతో పాటు, స్వీట్లు మరియు చీరల పంపిణీ

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




వేములవాడ,అక్టోబర్ 4,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1258 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున శివపురం, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా యు ఎస్ ఏ నుండి పెద్ది రాజు చైతన్య దంపతులు, వీరి కూతురు చిన్నారి. శ్రీమయి, కుమారుడు శ్రీహిత్ గార్లు, పాత విశ్వేశం హైమావతి దంపతులు, వెంకటరావు పల్లి నుండి నక్క శ్రీకాంత్ సంతోష దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం.92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, చల్లా సత్తయ్య, నక్క వేణు, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాల దగ్గర భద్రతపరమైన సూచనలు పాటించాలి

### - ఎస్ఐ వెంకటేశ్వర్లు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 ( నిజం న్యూస్)దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులతో బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దుర్గామాత విగ్రహాల దగ్గర 24౹7 వాలంటీర్స్ తప్పకుండా ఉండాలని, మంటపాల దగ్గర భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని, డీజే లు పెట్టడానికి అనుమతి లేదన్నారు. రాత్రి 10:00 గంటల తర్వాత మైకులు బంద్ చేయాలని సూచించారు. దుర్గ మాతను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్ పాటించాలని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు మంటపాల దగ్గర అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో ఎలాంటి మతపరమైన పోస్టులు పెట్టరా కానీ మండపాల నిర్వహకులకుఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.ఐ. గాయత్రి, దుర్గామాత మండపాల ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన మాజీమార్కెట్ కమిటీ చైర్మన్



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 ( నిజం న్యూస్) ఉన్నత చదువుల నిమిత్తం యూకే ( లండన్ )వెళ్తున్న జిల్లా కేంద్రానికి చెందిన మల్లెపల్లి సాయి చరణ్ రెడ్డి ని బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్ సన్మానించారు. విదేశాలలో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని బండి వేణుగోపాల్ సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కష్టపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్ ( టింకు), అనిల్, మైనార్టీ నాయకులు మైనోద్దీన్ పాల్గొన్నారు.

## విధులకు గైరాజరవుతూ ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతున్న జీలకుంట ప్రైమరీ టీచర్ రౌతు కవిశ్వర్ పై చర్యలు తీసుకోవాలి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (నిజం చెపు తాం):- పెద్దవల్లి జిల్లా కేంద్రంలోనిఓదెల మండలం జిల కుంట గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ టీచర్ రౌతు కవిశ్వర జీలకుంట గ్రామానికి చెందిన సివిల్ విషయాల్లో జోక్యం చేసుకొని ప్రజల మధ్య వైశామ్యాలు పెంచుతూ విధులకు దుమ్మా కొడుతున్న టీచర్ కవీశ్వరుపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జిల్లాల ప్రశాంత్ కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సూపరిండెంట్ కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ టీచర్ రౌతు కవీశ్వర్ జిల కుంట గ్రామానికి చెందిన ఆకునూరి రాజయ్య తండ్రి మధునయ్య నివాసగృహం ప్రవేశ ద్వారం ముందు వినాయక మరియు దుర్గ మాత మండపాన్ని ఏర్పాటు చేసి దేవుని పేరుతో ప్రజలను రెచ్చగొట్టి సివిల్ తగాదాలను సృష్టిస్తున్నారని అన్నారు. పాఠశాల సమయంలో విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన టీచర్ జిల కుంట గ్రామంలో సివిల్ తగాదాలలో భాగస్వామ్యం అవుతూ సీసీ రూల్స్ కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారిపై విచారణ జరిపి తక్షణమే బదిలీ చేసి సస్పెండ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో %ఙఖీ×% జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెనుకల సురేష్ %ూఖీ×% నాయకులు ప్రశాంత్ , సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పావ్రం బతుకమ్మ - దసరా ఉత్సవాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4 నిజం చెబుదాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సాహితి అజ్జరపు శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, గణపతి కౌతం, మూషిక వాహన, రంజని, చక్కని తల్లికి, హరివరసం, లల్లి శ్రీ కృష్ణయ్య, అయిగిరినందిని, ముద్దుగారే యశోద, శుక్లమ్ భరధరం, తిల్లాన అంశాలను ప్రదర్శించారు. రెష్మి, ప్రణవి, తన్వి, ధామిత, విభా, సుస్వర, హంవీక, శాన్వి, తేజశ్రీ, మోక్ష, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మను పేర్చి సందర్శకులతో బతుకమ్మ ఆటను ఆడారు.

## కనకదుర్గమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, వాచ్ మెన్ రూమ్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4( నిజం చెబుతాం) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ వెంకటేశ్వర నగర్ షిరిడి సాయిబాబా ఆలయ సముదాయంలో ఉన్న కనకదుర్గమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఫేస్-1 గ్రౌండ్ లో కమ్యూనిటీ హాల్ కోసం నూతనంగా నిర్మించిన వాచ్ మెన్ రూమ్ ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డివిజన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని అవన్నీ మన కళ్ళ ముందే కనపడుతున్నాయని ఇక ముందు కూడా అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బేటి పాండు, ప్రతాపరెడ్డి, ప్రసాద్, సికిందర్ రెడ్డి దేవేందర్ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు కార్యవర్గం, సంక్షేమ సంఘం కార్యవర్గం, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, చారి, బాలయ్య గౌడ్, పూస రమేష్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ పాల్గొన్నారు.

## అర్ధగంటలో ఆసుపత్రికి వచ్చే విధంగా..అంబులెన్స్ సౌకర్య

### - మినీ సెంటర్ల ఏర్పాటుకు కృషి.. ఐ టి డి పి ఓ.. బి రాహుల్



చర్ల అక్టోబర్ 4 (నిజం న్యూస్) మండలంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్ గురువారం పర్యటించారు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేశారు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య సేవలపై ఆరా తీశారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు ఆసుపత్రిలో రోగులతో మాట్లాడారు అటవీ గ్రామాల నుంచి అర్ధగంటలో ఆసుపత్రికి వచ్చే విధంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు అంబులెన్స్ సౌకర్యం లేని చోట టూవీలర్ అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు మినీ వైద్య సెంటర్లను పెంచేందుకు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత త్వరలోనే తీరుతుందనితెలిపారు.ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్ సిబ్బంది ఉన్నారు

## పినపాక సీసీ రోడ్స్ శంకుస్థాపన చేసిన ఎంఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు



పినపాక అక్టోబర్ 04(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పర్యటన లో భాగంగా అరవై లక్షలు తో నిర్మించిన సీసీ రోడ్స్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు ను చాలువాతో సానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజానీకం పినపాక మండల పర్యటన లో భాగంగా మండలం లో పలు గ్రామ లో అరవై లక్షలు ఖర్చు తో నిర్మించిన సీసీ రోడ్స్ ని ప్రారంభించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు సీతారాం పురం గ్రామపంచాయతీ లో పలు రోడ్స్ ప్రారంభించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఉప్పాక గ్రామపంచాయతి లో పలు సీసీ రోడ్స్ ప్రారంభించారు భూపాలపట్నం గ్రామపంచాయతీ లో నూతనం గా నిర్మించిన పలు సీసీ రోడ్స్ ప్రారంభించారు బయ్యారం గ్రామపంచాయతీ లో పలు సీసీ రోడ్స్ ప్రారంభించారు ఎలిసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ లో పలు సీసీ రోడ్స్ ప్రారంభించారు పాతరెడ్డిపాలెం గ్రామపంచాయతీ లో పలు సీసీ రోడ్స్ ని ప్రారంభించారు అనంతరం స్థానికులు తో మాట్లాడి పలు సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం బతకమ్మ మండపాలలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమం కు పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం మండల నాయకులు మండల మహిళా నాయకురాలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ పరిశీలన..ప్రారంభం



చర్ల అక్టోబర్ 4( నిజం న్యూస్ ) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే పరిశీలన ప్రారంభమైంది ఈ సందర్భంగా పైలట్ ప్రాజెక్టుకు ఎన్నికైన పులి గుండాల గ్రామ పంచాయతీ లో హెల్త్ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వే తహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఎంపీడీవో బి ఈదయ్య నేతృత్వంలో గురువారం నిర్వహించారు ఈ సర్వేలో రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నాలుగు టీములుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి వారి వివరాలు తీసుకొని నమోదు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఒక కుటుంబానికి హెల్త్ డిజిటల్ ఒకే గొడుగు కిందికి తీసుకురావడమే ఈ ప్రోగ్రాం జరుగు తుందన్నారు హెల్త్ కార్డు డిజిటల్ కార్డు వలన ప్రతి ఒక్క కుటుంబానికి మంచి జరుగుతుందని. భద్రాచలం నియోజకవర్గంలో మొదటి పులిగుండాల గ్రామం హైలెట్ ప్రాజెక్టుకు హెల్త్ డిజిటల్ పథకానికి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సోడి చలపతి. సంతోషం వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఆర్ ఐ వరలక్ష్మి రెవిన్యూ సిబ్బంది వివిధ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు

## ఐ సి డి ఎస్ ఆఫీస్ నందు కల్లూరు సిడిపిఓ వారి బృందాన్ని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్




సత్తుపల్లి అక్టోబర్ 4 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు ఐసిడిఎస్ ఆఫీసులో సిడిపిఓ నిర్మల జ్యోతి సూపర్వైజర్ సత్యవతి రోజా తదితర ఆఫీసర్ను మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి ఎనుముల రుక్మిణి తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తేలూరి చిన్న ఏసు అదే విధంగా సిడిపిఓ నిర్మల జ్యోతి గారితో 15 నిమిషాల పాటు అంగన్వాడి స్కూలు కొన్నిచోట్ల అంగన్వాడి స్కూల్ స్లాబులు వర్షం వస్తే కురుస్తున్నాయి పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు ఒక్కొక్క నెలలో స్టాక్ ఉండ గుడ్లు వస్తున్నాయి రైస్ లో కూడా తెల్ల పురుగులు కూడా వస్తున్నాయి వర్షాకాలంలో స్కూల్ ఆవరణలో నీళ్లు కూడా నిలుస్తున్నారు అందుచేత మేము గ్రామ గ్రామాలు తిరుగుతూ అంగన్వాడి స్కూల్ తిరుగుతూ ఉన్నాను అందుచేత ఈ విషయాలన్నీ మీ దృష్టికి తీసుకు వస్తున్నాం మీరు మీ పై అధికారులకు తెలియజేయండి ఇట్లు స్టేట్ అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి స్టేట్ ఇంచార్జ్ చిన్న ఏసు

## ఎంబిబిఎస్ విద్యార్థి ఉమర్ ఫరూక్ కు ఐదు సంవత్సరముల పూర్తి ఫీజు చెల్లించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4,(నిజం చెబుతాం )నాచారం రాఘవేంద్ర నగర్ కు చెందిన మహమ్మద్ కాజా నిరుపేద కుటుంబానికి చెందినవాడు కనీసం సొంత ఇల్లు కూడా లేని నిరుపేద. ఇతని కొడుకు మహమ్మద్ ఓమర్ ఫరూక్ ను ప్రైవేటు స్కూల్లో చదివించే ఆర్థిక స్తోమత లేక ఏడవ తరగతి నుండి 12వ తరగతి వరకు గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఏర్పాటు చేసిన ( తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ ) లో చదివించాడు ఇంటర్లో 956 మార్కులు సాధించి గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. అనంతరం టి ఎమ్ ఆర్ జె సి బార్కాస్ లో నీట్ కోచింగ్ తీసుకొని ప్రతిష్టాత్మకమైన నీట్ ఎంట్రన్స్ లో స్టేట్ ర్యాంక్ 1583 సాధించాడు.వారి ఆర్థిక పరిస్థితులు డాక్టర్ అయ్యేందుకు మళ్ళీ అడ్డుపడ్డాయి అలాంటి సమయంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని నిరుపేద వైద్య విద్యార్థులకు అండగా ఉంటూ వారికి ఐదు సంవత్సరాల కాలేజీ ఫీజులు కడుతున్న విషయం తెలిసి గ్రేటర్ బారాస నాయకులు సాయి జన్ శేకర్ ను కలిసి శుక్రవారం ఎమ్మెల్యే ను కలవడం జరిగింది. విద్యార్థితో మాట్లాడిన ఎమ్మెల్యే ఓమార్ ఫరుక్ కు ఐదు సంవత్సరాల కాలేజీ ఫీజులు కడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఎంబిబిఎస్ అయ్యాక ఎండి కొరకు కూడా సహకరిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాస నాయకులు సాయి జన్ శేకర్ బారాస మహిళ నాయకురాలు అజ్మీర తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4, నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబా నగర్ లో 17 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, వాటర్ వర్క్ ఏ ఈ వేణు గోపాల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దయాకర్ రెడ్డి, ప్రవీణ్, వాసు, మూర్తి, గౌసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక మెటర్నిటీ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (నిజం చెపు తాం):- పెద్దపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ప్రియాంక మేటర్నిటీ ఆసుపత్రి" ని శుక్రవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన తదుపరి ఆసుపత్రి యాజమాన్యానికి మరియు డాక్టర్స్ కి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది..ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4( నిజం చెబుతాం) ఉప్పల్ భగయత్ హెచ్ఎండి లేఔట్ నందు స్వయంబుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శుక్రవారం భక్తులకు అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చారు, పూజల అనంతరము మహిళా భక్తుల చేత కుంకుమార్చన జరిగింది, అనంతరం అన్నదాత గోనె ప్రభాకర్ రెడ్డి ఏర్పాటు చేస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అశేష భక్తజనం పాల్గొని ఆలయ అర్చకులు చిర్ర సుమన్ శర్మ ద్వారా తీర్థప్రసాదాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కాంచమీది శివయ్య, కమ్మ లక్ష్మణ్, షామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్, రమాకాంత్ రెడ్డి, నిదన కవి సుధాకర్, భక్తజనం పాల్గొన్నారు

## జిసిసి కార్మికుల పక్షాన పోరాడిది సిఐటియు మాత్రమే

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం బి నర్సారెడ్డి**
**- సిఐటియు ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల వేతన ఒప్పందం**



భద్రాచలం అక్టోబర్ 4 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:డిసిసి కార్మికుల సమస్యలపై పోరాడిది ఒక సిఐటియు మాత్రమే అని ఆ సంఘం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి స్పష్టం చేశారు. శు క్రవారంజిసిసి హమాలీ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి తమ వేతన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంలో జరుపుకున్న విజయోత్సవాల్లో భాగంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి వారి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిసిసి కార్మికులు గత అనేక సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా ఈ రోజున కార్మికులందరికీ పిఎఫ్, ఈ ఎస్ ఐ ,సౌకర్యం కల్పించబడిందని మరియు పిఎఫ్ ఈ ఎస్ఐ సౌకర్యం కోసం అనేకసార్లు ధర్నాలు నిరసనలు నిరాహార దీక్షలు చేసిన ఫలితంగా మూడో తేదీ నాడు హైదరాబాద్ కమిషనర్ కార్యాలయంలో వేతన ఒప్పందం కుదిరినది ఈ ఒప్పందంలో భాగంగా అందరి కార్మికులకు ఎగుమతి దిగుమతి క్వింటాలుకు మూడు రూపాయలు పెంపు ,బోనస్ పెంపు, స్వీట్ బాక్స్ పెంపు, పేపర్స్ కు నెలకు వెయ్యి రూపాయలు వేతన పెంపు యూనిఫామ్ కుట్టు కూలి పెంపు ,తదితర డిమాండ్లను నెరవేర్చుకున్నటువంటి కార్మికులు విజయోత్సవం నిర్వహించు కున్నారని అన్నారు, బిజెపి ప్రభుత్వం కేంద్రంలో కార్మిక చట్టాలని కోడ్లు గా మార్చిన విధానాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో రద్దయ్యేదాకా పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో జిసిసి హమాలి నాయకులు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, లోకేష్ ,ముక్తేశ్వరరావు, శేషు, కుమారు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు మరియు డ్రైనేజ్లు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం అక్టోబర్ 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండలంలో వివిధ కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజ్ పనులకు శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుశాంతినగర్ కాలనీ, సుభాష్ నగర్ కాలనీ, అశోక్ నగర్ కొత్త కాలనీ, ఎ ఎస్ ఆర్ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, అభయ ఆంజనేయ స్వామి పార్క్ ఎదురుగా డ్రైనేజీ మరియు కాలనీలో రహదారి లేక ఇబ్బంది పడుతున్నమని కాలనీవాసులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసి వారి సమస్యలు పై వినతి పత్రం సమర్పించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రోడ్లు మరియు డ్రైనేజీలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి పై చెప్పిన కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజీలు ఎస్టిమేట్ వేసి నిధులు మంజూరు చేయడం జరిగింది.అట్టి పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.కాలనీవాసులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి బ్రహ్మ రథం పట్టారు.ఎ ఎస్ ఆర్ కాలనీ వాసుల 20 ఏళ్ల నాటి కలను నెరవేర్చిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సుభాష్ నగర్ కాలనీలో అయ్యా మీరు ఎమ్మెల్యే అయ్యాక మొన్న వర్షాలకు గోదావరి వరద నీరు కాలనీలోకి రాకుండా కరకట్ట నిర్మించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మీలాంటి ఎమ్మెల్యేని గెలిపించుకోవడం మాకు ఆనందంగా ఉందని తెలిపారు.అశోక్ నగర్ కాలనీలో కరెంటు స్తంభాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుపగా అధికారులతో తో మాట్లాడి కరెంటు స్తంభాలు వేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్,ఎండి.నవాబ్ ,అరికెలతిరుపతిరావు,పెద్దినేని శ్రీనివాస్,నర్రా రాము, చక్క సుధాకర్, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, దుద్దుకురి సాయిబాబా, ఒగ్గె రమణ, కాపుల శ్రీను, రసమళ్ళ రాము, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, అవునూరి దుర్గ ప్రసాద్, కొప్పుల రాజా, జామిర్, మహిళలు గంగా భారతి , లక్ష్మి కాంతం, కాసింబీ, సాయి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## లిజిల్లాలో ప్రారంభమైన డిజిటల్ కార్డు సర్వే

**- కుటుంబ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 4 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ గురువారం జిల్లాలో ప్రారంభమైంది.డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి సర్వేలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఏడు గ్రామాలు, మూడు మున్సిపాలిటీ ల లోని వార్డులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం లాల్ తండా పంచాయతీలో 171 కుటుంబాలు, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో 330 కుటుంబాలు, దమ్మపేట మండలం ఆళ్లపల్లి పంచాయతీలోని 175కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో 178 కుటుంబాలు, అశ్వాపురం మండలం అశ్వాపురం మండలం చంద్రల్లపాడు పంచాయతీ లోని 190 కుటుంబాలు, మణుగూరు మున్సిపాలిటీలోని ఆరవ వార్డులో 248 కుటుంబాలు, చర్ల మండలం పులిగుండాల గ్రామంలో 190 కుటుంబాలు, భద్రాచలం గ్రామ పంచాయతీలోని 9వ వార్డులో 280 కుటుంబాలు, దమ్మపేట మండలం ఆళ్లపల్లి గ్రామంలోని 175 కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలోని 178 కుటుంబాలు, ఇల్లందు మండలం పూబెల్లి పంచాయతీలోని 172 కుటుంబాలు మరియు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డులో 310 కుటుంబాలకు ఈ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబ డిజిటల్ కార్డ్ లో కుటుంబ వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యుల పేర్లు, పుట్టిన తేదీ, యజమానితో గల సంబంధం తదితర వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలనిఅధికారులకు తెలిపారు.అదేవిధంగాకుటుంబంలో చనిపోయిన, వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తొలగించాలని అదేవిధంగా కొత్తగా వివాహమై కుటుంబంలోకి వచ్చిన వివరాలను మరియు పిల్లల వివరాలను నమోదు చేయాలనితెలిపారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫోటో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు.ఈ సర్వేలో అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు మరియుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. సర్వేలో భాగంగా ఎటువంటి సందేహాలు వున్నా వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు.

## ముజాహిద్ పురం పగ పట్టిన బొడ్రాయి

**- తెలిసి తెలవని మానవులైవుండి చేసిన తప్పేంటి**
**- ఆర్థిక సాయం లో పోటీ పడుతున్న పొలిటికల్ వర్గాలు**
**- వివిధ ఆరోగ్య కారణాల వల్ల మృతి చెందుతున్న పుల్లూరు వారు ,నాగమ్మ, చంద్రయ్య అంజయ్య, మారయ్య**



నిజం చెబుతాం న్యూస్ అక్టోబర్ 4 తిరుమలాయపాలెం,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్ద వాగు తండ గ్రామపంచాయతీ పరిధి ముజాహిద్ పురం లో హిందూ సంప్రదాయం ప్రకారం వివిధ పండుగలు చేసుకుంటున్న గ్రామస్తులు ఒక్కసారిగా ఊరు మొత్తాన్ని కాపాడుతున్న బొడ్రాయిని ఎంచుకున్న గ్రామస్తులు ఆ దేవతకి ఏ పాపం చేశారో తెలియదు, అకాల మరణంతో చెందిన పుల్లూరి నాగమ్మ హిందూ సంప్రదాయం ప్రకారం ఎస్సీ కాలనీ బిడ్డలకు సూతకం అనేది తెలియని మైకంలో మూడోవో సంవత్సరం బొడ్రాయి దేవత కి నీళ్లు పోసిన ఎస్సీ కాలనీ వాళ్ళకి ఆ దేవత బలి తీసుకుంటుందేమో ఒకరి తర్వాత ఒకరు ఒక నెలలో ముగ్గురి మరణాలను బలి తీసుకున్న దేవత ఏం చేయాలో తెలియని దిక్కు తోచని పరిస్థితిలో ఆ గ్రామం ఉక్కిరి బిక్కిరి అవుతున్న గ్రామస్తులు, అసలు ఆ గ్రామంలో ఏం జరుగుతుంది, ఒకరి తర్వాత ఒకరు మృతి చెందడం పై కారణాలు ఏమిటి హిందూ సంప్రదాయం ప్రకారం పుల్లూరి వారికి సూతకమని మరొకరేమో ఆ దేవత గ్రామాన్ని బలి తీసుకుంటుందని గ్రామస్తులు చర్చరించుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఆర్థిక సాయం 5000 రూపాయలు ఇచ్చారు ఈ క్రమంలో మోహన్,పాచ్చ నాయక్, కిషన్, లింగయ్య ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు,ముజాహిద్ పురం, సు ద్ద వాగు తండా గ్రామస్తులు డీజే సాయం చేసిన మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్, భాష డీల్లర్ రవి గ్రామ యూత్ చింత హరీష్, పుల్లూరు దానిల్ , వంశీ,రాకేష్,శివ, ఉప్పల్ దావీద్, కృష్ణ, నల్లగట్టు ఉపేందర్, పుల్లూరి లక్ష్మణ్,పుల్లూరి మధు, తదితరులు పాల్గొన్నారు,

## ఈపి ఆపరేటర్లకు సి గ్రేడ్ పదోన్నతి కై ఇంటర్వ్యూలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 4 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరు ఏరియా పీకే ఓసి- 2 బేస్ వర్క్ షాప్ నందు శుక్రవారం నాడు కొత్తగూడెం రీజియన్ స్థాయిలో విధులు నిర్వహిస్తు, తగిన అర్హత గల అంతర్గత డి గ్రేడ్ ఈపి ఆపరేటర్లకు సి గ్రేడ్ ఈపి ఆపరేటర్లగా సీనియారిటీ ప్రామాణికంగా పదోన్నతి ఇంటర్వ్యూలు 04.10.2024 నాడు నిర్వహించడం జరిగింది.ఈ ఇంటర్వ్యూలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా ఎస్ఓ టు జీఎం డి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ.. కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం మరియు ఇల్లెందు ఏరియాలలో పనిచేస్తూ రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి పదోన్నతి కై దరఖాస్తు చేసుకున్న డి గ్రేడ్ ఈపి ఆపరేటర్లకు మౌఖిక మరియు ప్రాక్టికల్ టెస్టులు నిర్వహించి ఈ ఇంటర్వ్యూలలో ఉత్తీర్ణత సాధించిన ఆపేరటర్లకు పదోన్నతి కల్పిస్తూ ఖాళీల అవకాశాన్ని బట్టి సి గ్రేడ్ ఈపి ఆపరేటర్లుగా నియమిచడం జరిగింది. డ్రైవింగ్ లో అనుకొని ప్రమాదాలు లేదా ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు తనని తను కాపాడుకుంటూ యంత్రాన్ని కూడా కాపాడుకోవడంలో ఈపి ఆపరేటర్లు ఎంత మేరకు అవగాహన, నైపుణ్యత కలిగి ఉన్నారు అనేది గీటురాయిగా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూల ప్రక్రియలో మొత్తం 19 మంది దరఖాస్తు చేసుకోగా 18 మంది అభ్యర్థులు పాల్గొన్నారని, కంపెనీ నిభందనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించబడిన ఈ టెస్ట్ లో అభ్యర్థుల ప్రతిభాపాటవాల ప్రాదిపదికన మెరిట్ లో వచ్చిన అభ్యర్థులను ఎంపిక చేసి ఆయా అభ్యర్థులకు త్వరలో సమాచారం అందించడం జరుగుతుందని ఎస్ఓ టూ జీఎం డి శ్యామ్ సుందర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి. వీరభద్రుడు ఎస్ఈ(ఈ%డ%ఎం)సుదర్శన్ రెడ్డి ఎస్ ప్రవీణ్ కుమార్, డివై.పిఎం కృష్ణ, డివై.ఎస్ఈ (ఈ%డ%ఎం) సిహెచ్ వెంకటేశ్వర్లు, డివై.పిఎం ఎస్ ప్రవీణ్ కుమార్ సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మంత్రివర్యులు కొండా సురేఖ ఫోటో ఫ్లెక్సీ దగ్ధం

**- చేసిన విషయంపై రాష్ట్ర ప్రభుత్వంపై సత్య ఆరోపణలు చేస్తున్న వారిపై ఇల్లందు పోలీసులకు ఫిర్యాదు**



ఇల్లందు అక్టోబర్ 4 (నిజం న్యూస్)ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ మహిళా కమిటీ నేతలపై మరియు సోషల్ మీడియా నేతలపై ఇల్లందు పోలీసు ఎస్ హెచ్ ఓ గారికి లిఖితపూర్వక ఫిర్యాదు కాంగ్రెస్ మహిళా మంత్రివర్యులు అయినటువంటి కొండ సురేఖ అక్కినేని ఫ్యామిలీ పైన చేసిన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా కాదు అని వారికి క్షమాపణలు చెప్పారు ఆ విషయం తెలిసి కూడా నిన్న అనగా అక్టోబర్ 3వ తేది గురువారం రోజున ఇల్లందు పట్టణంలోని స్థానిక జగదాంబ సెంటర్ లో గల తెలంగాణ తల్లి విగ్రహం ఎదురుగా బి ఆర్ ఎస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి ఆధ్వర్యంలో ఇతర బి ఆర్ ఎస్ పార్టీ మహిళా వార్డ్ కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అందరూ కలసి బాధ్యతగల హోదాలో ఉన్న మహిళ మంత్రివర్యులు గారినీ ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ పార్టీ మహిళల గౌరవాన్ని కించపరుస్తూ నిజా నిజాలు తెలుసుకోకుండా విచక్షణ రహితంగా నోటికి వచ్చినట్టు తెలంగాణ మంత్రివర్యులు కొండ సురేఖ గారిని తిడుతూ దుర్భాషలాడి మహిళా మంత్రి గారి ఫోటో వున్న ఫ్లెక్సీని అతి దారుణంగా దగ్ధం చేయడం జరిగినది అంతే కాకుండా బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా వారైనా సత్తాల హరీష్ కమండ్ల భవాని వీరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులైన శ్రీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గార్ల పైన డి ఐ జి ఎస్ రంగనాథ్ గారిపై సోషల్ మీడియా ద్వారా ఇష్టమొచ్చినట్టు పోస్టు పెడుతూ కాంగ్రెస్ పార్టీని తెలంగాణ గవర్నమెంట్ ను కించపరిచే విధంగా వారియొక్క పర్సనల్ విషయాలను కూడా సోషల్ మీడియాలో పెట్టి వారిని అగౌరవ పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇల్లందు మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గాలిపల్లి స్వరూప ఆధ్వర్యంలో వీరు నాయక్ కమలాబాయి కలసి ఇల్లందు పోలీస్ ఎస్ హెచ్ ఓ గారికి కంప్లయింట్ ఇచ్చారు అంతే కాక బి ఆర్ ఎస్ పార్టీ వారిని నోరు అదుపులో పెట్టుకోని, వుంటే చాలా మంచిది అని లేకుంటే కాంగ్రెస్ మహిళలు ఊరుకోరని తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.. కార్యక్రమంలో బత్తుల చెంచేమ్మ, మడుగు వెంకటలక్ష్మి చెల్ల విజయ భారతి అనిత సరస్వతి మెదరి నిర్మల ఎస్.కె షాహేద ఝాన్సి పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్ద పీట.**
**- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, అక్టోబర్ 4 నిజం, న్యూస్ ప్రతినిధి:ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శివగంగా దేవాలయంలో ఓనస్ ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 సంవత్సరాలు పై బడిన వారు ప్రతీ ఒక్కరూ రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేయించుకోవాలని ఆయన సూచించారు. కార్పొరేట్ ఆస్పత్రులు హెల్త్ క్యాంపులు నిర్వహించడం స్వాగతిస్తున్నామని ఆయన సంతోషము వ్యక్తపరిచారు.ప్రతీఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించినప్పుడే కుటుంబం, సమాజం బాగుంటుందని ఆయన అన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి మించిన సంపద లేదని ఆయన ప్రజలకు సూచించారుమహేశ్వరం పట్టణంలో ఏర్పాటు కానున్న మెడికల్ కళాశాలకు అన్ని వసతులు పూర్తి అయ్యే వరకు సమీపంలోని ఆసుపత్రులతో టైయ్యాప్ అవుతామని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని ఆయన చెప్పారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు బత్తుల రఘుపతి,దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, రాజు నాయక్, మురళీధర్ రెడ్డి, రవీందర్, మంత్రి బాలరాజు, వెంకటరెడ్డి, సంగారెడ్డి, రవి నాయక్, సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న సోలం నాగేశ్వరరావుని పరామర్శించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 4 ,(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామం పూనెంవరి గుంపుకి చెందిన సొలం నాగేశ్వరావు కొన్ని రోజులగ అనారోగ్యంతో బాధపడుతున్నారు ఈ విషయం తెలుసుకుని వారి నివాసనికి వెళ్లి సొలం నాగేశ్వరావుని పరామర్శించి వారి ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ మాజీ సర్పంచ్ తాటి బిక్షం, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 4 లక్షలు ప్రైజ్ మనీ గెలుపొందిన సామాన్య దంపతులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 4 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం. మణుగూరు పట్టణంలోని ఎల్జి షోరూం దసరా , దీపావళి పండగల సందర్భంగా, ఎల్జి షోరూం యజమాన్యం ( కస్టమర్స్ ) కొనుగోలుదారుల కోసం ప్రత్యేక (ప్రైజ్ మనీ ) బహుమతులు ఏర్పాటు చేసిందిమణుగూరు చిన్న రాయిగూడెం కు చెందిన వెరిపల్లి అప్పలకొండ దంపతులకు అదృష్టం వరించింది ( లక్కీ డ్రా ) లో నాలుగు లక్షల గెల్చుకున్నారు నాలుగు లక్షలు గెలుచుకున్న అప్పలకొండ దంపతులకు షోరూం యజమాన్యం సన్మానించి అభినందనలు తెలిపారు... అప్పలకొండ దంపతులు మాట్లాడుతూ ఈ లక్కీ డ్రా లో మాకు ఈ లాటరీ ద్వారా తగలడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు ఎల్జి షోరూం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి



మహేశ్వరం, అక్టోబర్ 4 నిజం, న్యూస్ ప్రతినిధి:శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మహేశ్వరం లోని శివగంగ దేవాలయంలో శుక్రవారం శ్రీ బాలాత్రిపురసుందరి దేవి అలంకరణ లో శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు భక్తులకి దర్శనం ఇచ్చారు. ఉదయం సుప్రభాత సేవ , ఫలరసాభిషేకం , సహస్రనామార్చన ,హోమం , మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ నిర్వహించారు.సాయంత్రం శ్రీ బాలాత్రిపురసుందరి సహస్రనామ కుంకుమార్చన , మంగళహారతి ,మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ హోమము, పూజ కార్యక్రమాలలో ఒగ్గు శంకర్ లావణ్య దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివగంగా దేవాలయ చైర్మన్ ఆ ల్లెకుమార్, తెలీజర్ లక్ష్మయ్య ,మంగమ్మ కుటుంబసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**

మాడ్గుల అక్టోబర్ 04(నిజం చెపుతాం )బీమాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోజ్జమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 28,500 రూపాయల ఆర్థిక సహాయం చెక్కును శు క్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిరుపేదలు సిఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కళ్ళు రాజ వర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రూపం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి ఆశయసాధనకు కృషి చేస్తా







**- మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**- ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, సమాధి వద్ద ఘన నివాళి**

చేవెళ్ల, అక్టోబర్ 04 (నిజం న్యూస్) :తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించిన మాజీ హెూం మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివని, పేద ప్రజలకు అండగా నిలిచి, ఎంతో మందిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన దివంగత నేత ఇంద్రారెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నరని ఆయన సతీమణి మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఇంద్రారెడ్డినగర్, చిట్టంపల్లిగేట్ సమీపంలోని ఇంద్రారెడ్డి విగ్రహాలకు మొదటగా సబితా ఇంద్రారెడ్డి స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం స్వగ్రామమైన కౌకుంట్లలోని వ్యవసాయ క్షేత్రంలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల ప్రజల ముద్దు బిడ్డగా, బడుగు బలహీన వర్గాలకు బాసటగా, నిస్సహాయులకు నీడగా, పేదలకు అండగా నిలిచిన ఇంద్రారెడ్డి పేదల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ఆశయసాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కల్యాణ్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నే శివప్రసాద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్వీ నాయకులు చటారి దశరథ్, బీఆర్ఎస్ నాయకులు అంజన్ గౌడ్, కసిరే వెంకటేష్, ఎల్లయ్య, వీరాస్వామి, వీరాంజనేయులు, రామస్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వెళ్లే ప్రధాన రహదారి ఇలాగే ఉంటే వారి పరువే పోతుంది

అప్పా నుంచి మన్నెగూడ వరకు నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులను త్వరగా చేపట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. తన తండ్రి, దివంగత నేత ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన కౌకుంట్ల వ్యవసాయ క్షేత్రంలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అప్పా నుంచి మన్నెగూడ వరకు గల ఇంత అధ్వానమైన రహదారి హైదరాబాద్ నలుమూలలో ఎక్కడ కూడా ఉండకపోవచ్చునన్నారు. దీనికి చాలా కారణాలున్నాయని, విపరీతమైన రద్దీ పెరగడం కావచ్చు, గత ఐదారేండ్ల నుంచి జరుగుతున్న రోడ్డు విస్తరణకు సంబంధించిన పనులు జరగకపోవడం, ఈ ప్రాంతంలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు శ్రద్ధ పాటించకపోవడం ఇలాంటి వివిధ కారణాలతో రహదారి విస్తరణ ముందుకు సాగలేదన్నారు. ఈ రహదారి విస్తరణకు కేసీఆర్ హయాంలోనే ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న ఆరునెలల ముందే టెండర్ ప్రక్రియ పూర్తైంది. ఆ తర్వాత కొంతమంది ఎన్జీటీకి పోవడంతో, దానికి సంబంధించిన తీర్పు వెలువడగా రహదారి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న ఎన్జీటీ నిబంధనలు కూడా తొలగిపోయాయి. టెండర్ల ప్రక్రియ పూర్తై దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తున్న రహదారి విస్తరణ పనులు షూర్ కాలేదు. ఆ రహదారిలో ఎంతోమంది ప్రమాదానికి గురై చనిపోతురన్నారు. ఇక నుంచి ఆ రహదారిలో ఎలాంటి యాక్సిడెంట్ జరిగిన కూడా ప్రభుత్వ కారణాలతో జరిగిన యాక్సిడెంట్ గా పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ ఇస్తామన్నారు. ఎవరైనా ప్రాణాలు కోల్పోతే గనుక ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయారని పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెలలో కాకపోయినా నవంబర్ నెలలో నైనా రహదారి విస్తరణ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కాని పక్షంలో తాము ఉద్యమ కార్యచరణ మొదలు పెడతామని హెచ్చరించారు. దీనికి సీఎం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. సీఎం వెళ్లే ప్రధాన రహదారి అయినా సీఎం హెలికాప్టర్ లో పోతాడు కాబోలు, కింద జరిగే ప్రమాదాలు తనకు తెలియకపోవచ్చుననుకుంటున్నట్లు అన్నారు. ఈ రహదారి విస్తరణ నిర్మాణం త్వరితగతిన స్టార్ట్ చేయడానికి పార్టీ మారిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ప్రత్యేకమైన బాధ్యత వహించాలన్నారు.

## తాము ఎక్కడ ఫామ్ హౌస్‌లు కట్టుకున్నామో చూపించాలి

దివంగత నేత ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన కౌకుంట్ల వ్యవసాయ క్షేత్రంలోని సమాధి వద్ద ఆయన సతీమణి మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తన ముగ్గురు కొడుకులకు చెందిన ఫాంహౌస్ లు అక్రమంగా నిర్మించబడ్డాయని ఇటీవల సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ.. తాము ఎక్కడ ఫామ్ హౌస్‌లు కట్టుకున్నామో చూపించాలని సీఎం రేవంత్ రెడ్డి చూపించాలని, తన కొడుకులకు అలాంటి అక్రమ ఫాంహౌస్ లు ఉన్నట్లు తెలితే తానే దగ్గరుండి కూల్చివేయిస్తానని అన్నారు. తమకు ఆస్తులు కాకుండా ఆత్మాభిమానమే ముఖ్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తమపై వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారని, ఈ వ్యాఖ్యలు ప్రజలు గమనిస్తారని సబిత పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలను తాము పట్టించుకోమని, రాజకీయంగా ఎదురు దెబ్బలు తిన్నా కూడా, తాము ఎప్పుడూ గౌరవంగా వ్యవహరిస్తామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. హైడ్రా పేరిట పేదల నివాసాలను కూల్చడం కాదని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న బడాబాబుల నివాసాలను ముందు కూల్చాలని ఎద్దేవా చేశారు.

# కష్టపడ్డవారికే పదవులు వస్తాయి



**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

నిజం న్యూస్ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు మంగలి రమేష్, సభ్యత్వ ప్రముఖ్ బావండ్ల మాణిక్యం, సహ ప్రముఖ్ అత్తాపురం మహేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై సభ్యత్వ నమోదు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూమహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.షాద్ నగర్ నియోజకవర్గం లో బిజెపి సభ్యత్వం 50 వేలకు తగ్గకుండా చెయ్యాలని చెప్పారు కాబట్టి అరుణమ్మ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కొరకు ఈరోజు సిద్దాపూర్ కు రావడం జరిగిందని అన్నారు.మొన్న జరిగిన సమీక్షా సమావేశం లో తెలంగాణ సభ్యత్వ ఇంచార్జి శ్రీ అబయ్ పటేల్ గారు చాలా స్పష్టంగా చెప్పారు ప్రస్తుతం ఉన్న రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కమిటీ లో పదవులు పొందాలనుకునేవారు ఒక 1,000 వెయ్యి కి తగ్గకుండా సభ్యత్వం చేయాలని,ప్రస్తుతం ఉన్న జిల్లా నాయకులు, జిల్లా లో పదవులు పొందాలనుకునేవారు 500 వందలకు సభ్యత్వం తగ్గకుండా, ప్రస్తుతం ఉన్న మండల కమిటీ నాయకులు, మండల కమిటీ లో పదవులు పొందాలనుకునేవారు 250 కి తగ్గకుండా, శక్తి కేంద్ర ఇంచార్జి లు 150 కి తగ్గకుండా ప్రతి పోలింగ్ బూత్ అధ్యక్షులు తప్పకుండా 100 సభ్యత్వం చేయాలని సూచించారు కాబట్టి వారి ఆదేశాల మేరకు సభ్యత్వం చేసినప్పుడే 50 వేల సభ్యత్వం చేయగలుగుతామని కార్యకర్తలకు, నాయకులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు హరికృష్ణ చారి, నరసింహ, అంబటి శ్రీశైలం, జొళు కుమార్, కృష్ణ, శివ ,శ్రీధర్, జొళ్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకకటస్వామి (కాక) 95 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించండి



**- తెలంగాణా మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య.**

- వర్కింగ్ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న )మహేశ్వరం, అక్టోబర్ 4 నిజం, న్యూస్ ప్రతినిధి:కార్మిక పక్షపాతి దేశంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం బాబాసాహెబ్ మార్గం లో పోరాడిన మాహా నేత, హైద్రాబాద్ మహానగరంలో వేలాది మంది పేదలకు గుడిసెలు ఇప్పించి పేదల ఇండ్ల జాగ కోసం అలుపెరుగని పోరాట యోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో పోరాడటం తో పాటు తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ సి డబ్ల్యూ సిసభ్యులుగా కీలక భూమిక పోషించి తెలంగాణా రాష్ట్రం ఇవ్వాలని సోనియా గాంధీ ని ఒప్పించి తెలంగాణ ఇప్పించిన రాజకీయ దురంధరుడు దివంగత మహానేత జి.వెంకటస్వామి కాక 95 వ, జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని తెలంగాణా మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య, వర్కింగ్ చైర్మన్లు బేర బాలకిషన్ (బాలన్న )మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ తదితరుల తో కలిసి దిల్ సుఖ్ నగర్ లో జరిగిన విలేకరుల సమావేశం లో వారు కోరారు. హైదరాబాద్ హుస్సేన్ సాగర్ పార్క్ వద్ద నున్న కాక విగ్రహం వద్ద, రవీంద్రభారతి లో ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమానికి కాక అభిమానులంతా హాజరై ఘననివాలులు అర్పించాలని వారు తెలిపారు.

# నిలువెత్తు నిర్లక్ష్యం.. కుంగిన రోడ్డు...

**- అధికారుల అలసత్వం.. ప్రమాదకరంగా మారిన వైనం.**

**- ప్రమాదం జరగకముందే మేల్కోండి స్థానికుల విజ్ఞప్తి.**

**- రోడ్డు కుంగడంతో స్థానికుల రాకపోవకులకు తీవ్ర అంతరాయం.**

**- రెండు నెలలైనా పట్టించుకోని అధికారులు.**

**- అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు.**





మహేశ్వరం, అక్టోబర్ 4 నిజం, న్యూస్ ప్రతినిధి : మిషన్ భగీరథ పైపులైన్ కోసం తీసిన గుంత వాహన దారులకు ప్రాణ సంకటంగా మారింది. మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలోని ఈఅంబేడ్కర్ చౌరస్తా దుస్థితి ఇది. వివరాల్లోకి వెళితే.. శంషాబాద్ మండలం శంకరాపూర్ గ్రామంలోని ఐ.ఎం.పి కళాశాల కోసం మంచినీటి కనెక్షన్ ను ఏర్పాటు చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ తీసిన గుంతను పరిపూర్ణంగా పూడ్చి వేయకపోవడంతో ఇటు ప్రయాణికులకు, అటు స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయనీ ప్రజలు వాపోతున్నారు. ద్విచక్ర వాహనదారులు, రాత్రిపూట అటువైపు ప్రయాణిస్తుండగా కింద పడిపోతున్నారు. భారీ వాహనాలు వచ్చినప్పుడు గుంతలోనే ఇరుక్కుపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గుంతలో ఇరుక్కుపోయిన వాహనాలను బయటకు లేపాలంటే జెసిపీ ల సహాయంతో వాహనాలను పైకి లేపడం జరుగుతుందని ప్రజలు అంటున్నారు. భారీ వాహనాలను తీయడానికి వ్యయాప్రాయాసలకు పడవలసి వస్తుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలలుగా సమస్య కళ్ళ ముందు కదలాడుతున్న.. అటు ఆర్ అండ్ బి అధికారులు గానీ, ఇటు మిషన్ భగీరథ అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోవడం లేదని అధికారులపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఓవైపు ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్నామంటూ చెబుతోంది. మరోవైపు అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ప్రమాదకరంగా మారిన రోడ్డును సరి చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోతే ఆందోళన చేస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్ భరద్వాజను వివరణ కోరగా.. వర్షాల వల్ల రోడ్డు మరమత్తులో జాప్యం జరిగింది.త్వరలోనే రోడ్డును పరిశీలించి మరమ్మతులను చేసి వాహనదారుల ఇబ్బందులను తీరుస్తాం.

**పోతుల నర్సింగ్ పటేల్ అమీర్పేట్ గ్రామం మాజీ ఉపసర్పంచ్:**

మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో అమీర్పేట గ్రామ ప్రజలతోపాటు వాహనదారులు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. భారీ వాహనాలు ఆ గుంతలో పడి అనేకసార్లు జెసిపీ ల సహాయంతో బయటకు తీయడం జరుగుతుంది. రెండు నెలలైనా సంబంధిత అధికారులు ఇటువైపు రావడం లేదు. తొందరలోనే ఈ గుంతను పూడ్చి ప్రజల ఇబ్బందులను తీర్చాలి. లేదంటే ప్రజలతో కలిసి ఆందోళన నిర్వహిస్తాం.

# విజయం కోసం సంఘర్షణ తప్పదు




**- మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి**

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రారంభించిన నేతలు బీఆర్ఎస్ యువ నాయకుడు నందవరం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి బౌలింగ్.. అంజయ్య యాదవ్ బ్యాటింగ్**

నిజం న్యూస్ షాద్ నగర్ లిజీవితమే ఒక సంఘర్షణ అని అనునిత్యం ఏదో రకంగా సమాజంలో సంఘర్షణ పడుతూనే ఉంటామని క్రీడల్లో కూడా యువకులు తమ సత్తా చాటాలని గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని క్రీడాకారులు లక్ష్యం లక్ష్యాన్ని గురి తప్పకూడదని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ సూచించారు. పట్టణ విఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను శుక్రవారం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కే నరేందర్ తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్

# మిషన్ భగీరథ సహాయకులకు అవగాహన



మాడ్గుల అక్టోబర్ 4(నిజం చెపుతాం)బీ మిషన్ భగీరథ సహాయకులకు గ్రామాలలో తాగునీటి సరఫరా పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ సహాయకులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం కొనసాగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నీటి సరఫరాలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నర్సిరెడ్డి, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ ధీరజ్, శైలజ, అనిత మిషన్ భగీరథ సహాయకులు పాల్గొన్నారు.

# సంచార గొర్రెల కాపరులపై దాడి.. కేసు నమోదు

చేవెళ్ల, అక్టోబర్ 04 (నిజం న్యూస్) : సంచార గొర్రెల కాపరులపై, పైగా మూగజీవాలపై ఇద్దరు వ్యక్తులు కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చేవెళ్ల పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లాకు చెందిన గొల్ల చంద్రప్ప, మరో ముగ్గురు సంచార గొర్రెల కాపరులు తమకు చెందిన రెండు వందల గొర్రెలను మెపుకుంటూ, మెపుకుంటూ గురువారం చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామానికి వచ్చారు. ఆ గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో గొర్రెలను మేపుతుండగా అదే గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి మరియు చేవెళ్ల గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి గొర్రెల కాపరులపై దుర్భషలాడుతూ వారిపై కర్రలతో దాడికి దిగారు. దాడికి దిగిన వారు గొర్రెల కాపరులను విచక్షణారహితంగా కొట్టారు. తాము రైతును అడిగే మేపుతున్నామని, అక్కడి నుంచి వెళ్లిపోతామని కాళ్ల మీద పడ్డ కూడా వినలేదు. పైగా మూగ జీవాలను ఎక్కడపడితే అక్కడ బాది గాయపరిచారు. ఈ దాడిలో ముగ్గురు సంచార గొర్రెల కాపరులకు తీవ్ర గాయాలు కాగా, చంద్రప్ప చెయ్యి విరిగిందని చెప్పారు. ఇది గమనించిన స్థానికులు గొర్రెల కాపరులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందిన అనంతరం గొర్రెల కాపరులు చేవెళ్ల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపారు.

# నాగిళ్ళలో లింగారెడ్డి కుంటను కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి



**- తాహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ పల్లెటి జంగయ్య..**

మాడ్గుల అక్టోంబర్ 04( నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామంలో లింగారెడ్డి కుంటను కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని శుక్రవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ పల్లెటి జంగయ్య మాడ్గుల తాసిల్దార్ వినయ్ సాగర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతు గత ప్రభుత్వ హయాంలో కొందరు వ్యక్తులు చెరువులు,కుంటలు ప్రభుత్వ భూములను సైతం కబ్జా చేశారన్నారు.నాగిళ్ళ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 273లో 5 ఎకరాల 13 గుంటల లింగారెడ్డి కుంట భూమి రెవెన్యూ రికార్డులో నమోదయి ఉండగా గత రెండు సంవత్సరాల క్రితం లింగారెడ్డి కుంటకు సమీపంలోని రైతులు సుమారు రెండు ఎకరాల కుంట శిఖం భూమిని కబ్జా చేసి కుంట మధ్యలో నుండి రోడ్డు నిర్మాణం చేసుకున్నారని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి లింగారెడ్డి కుంటను కబ్జా చెసిన వారిపై చట్ట పరమైన చర్య తీసుకోని కబ్జాదారుల నుండి కుంట ను కాపాడాలని ఆయన అధికారులను కోరారు.